జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమరం 07 సెప్టెంబర్ 2026 | సంపుటి: 19 | సంచిక: 184 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 08:53:17 వరకు నక్షత్రంరేవతి - 27:24:42 వరకు కరణంవిష్టి - 08:53:17 వరకు, బవ - 20:21:24 వరకు పక్షంకృష్ణ యోగంగణ్ణ - 25:50:48 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం

కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి

డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకరమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా

మిగతా 2లో..

## ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీరియస్

బలవంతపు వసూళ్లపై స్పెషల్ డ్రైవ్

కొందరు ట్రాన్స్‌జెండర్లు శుభకార్యాల వద్ద బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న ఘటనలపై తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి బెదిరింపులు, దోపిడీలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా మరోసారి ప్రత్యేక డ్రైవ్ (స్పెషల్ డ్రైవ్)

మిగతా 2లో..



# అట్టర్ ఫ్లాప్ పాలన

ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం

కాంగ్రెస్ వైఫల్యాలపై సభలో నిలదీద్దాం

1,000 రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్

కాంగ్రెస్ డి థర్డ్ క్లాస్ పరిపాలన

ప్రజల అజెండానే పార్టీ అజెండా

కాళేశ్వరం, పాలమూరుపై సర్కార్ నిర్లక్ష్యం

సాగునీటిలో తెలంగాణకు మళ్లీ అన్యాయం

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్

ఎర్రవల్లిలోని నివాసంలో సమావేశం

పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం

త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి కేసీఆర్

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల ప్రజా పాలన అట్టర్ ఫ్లాప్ అయిందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌లో జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. నకిరేకల్ బహిరంగ సభలో తనపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన సవాళ్లు, వ్యక్తిగత విమర్శలకు గులాబీ బాస్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 1,000 రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అయిందని, రాష్ట్రంలో నడుస్తోంది థర్డ్ క్లాస్ పరిపాలన అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యానించారు. త్వరలో తాను ప్రజాక్షేత్రంలోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఎండగటట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు బీఆర్ఎస్ నేతలకు తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని తన నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో నిర్వహించిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో నేతలతో కీలక విషయాలపై కేసీఆర్ చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయనే విషయం ఆ పార్టీ నేతలకే అర్థమైందని, అందుకే రాష్ట్రంలో దోపిడీకి పాల్పడుతున్నారని కేసీఆర్ ఆరోపించారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల్లో ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉభయ సభల్లో జరిగే ప్రతి చర్చలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ప్రజల అజెండానే పార్టీ అజెండాగా మార్చుకుని ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. స్పీకర్ పక్షపాత వైఖరి చూపిస్తే ఎండగట్టాలని సూచిస్తూ, సభలో హామీల అమలుపై ప్రశ్నల వర్షం కురిపించాలని దిశా నిర్దేశం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలన చేతగాక బయట, అసెంబ్లీలో చిల్లర బూతులు మాట్లాడుతున్నారని,

మిగతా 2లో..



# చర్చ రచ్చేనా..?



నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

కొలువుదీరనున్న ఉభయ సభలు

స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం

అసెంబ్లీ వేదికగా మాటల యుద్ధమే?

సభకు సిద్ధమౌతున్న ప్రధాన పార్టీలు

ప్రభుత్వ వైఫల్యాలపై విపక్షాల పట్టు

వెయ్యి రోజుల పాలనలో నిలదీత!

తిపికోట్టేందుకు ప్రభుత్వం సన్నద్ధం

**శాసనసభ వర్షాకాల సమావేశాలు నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. తొలి రోజు అసెంబ్లీ బిజినెస్‌లో ప్రధానంగా ప్రశ్నోత్తరాల కార్యక్రమం తర్వాత సభ ముందుకు కీలక పత్రాలు రానున్నాయి. 3 అంశాలకు సంబంధించిన నివేదికలను సీఎం రేవంత్ రెడ్డి టేబుల్ చేయనున్నారు. తొలుత తెలంగాణ సమగ్ర శిక్ష (టీఎస్ఎస్)కు సంబంధించి 2024--25 ఆర్థిక సంవత్సర ఆడిట్ నివేదికను సభలో ప్రవేశపెట్టనున్నారు.**

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి అసెంబ్లీ వేదికగా మాటల యుద్ధానికి రంగం సిద్ధమైంది. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ప్రశ్నోత్తరాల కార్యక్రమంతో ఉభయ సభలు కొలువుదీరనున్నాయి. ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తర్వాత సభ వాయిదా పడనుంది. అనంతరం శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలు, సభ ఎజెండాపై నిర్ణయం తీసుకోనున్నారు. ప్రస్తుత సమాచారం ప్రకారం సమావేశాలు శుక్రవారం వరకు కొనసాగే అవకాశం ఉంది. కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న తరుణంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండటం వల్ల అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రంగా జరిగే అవకాశముంది. వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందుంచడం సహా హామీల అమలుపై విపక్షాల విమర్శలకు దీటైన సమాధానమివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూ సేకరణ, పరిహారం, అటవీ శాఖ అనుమతులపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. పెండింగ్ భూ సేకరణను వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలకు సూచించారు.

మిగతా 2లో..

## అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

1000 రోజుల పాలనలో అభివృద్ధి శూన్యం

అంతా సీఎం రాజీనామా కోరుకుంటున్నారు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలు

కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో అన్ని వర్గాలను మోసం చేసిందని, అంతా సీఎం రేవంత్ రాజీనామా కోరుకుంటున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు ఈ శాసనసభా సమావేశాలను నెల రోజులపాటు నిర్వహించాలని బీఆర్ఎస్ తరపున బీఏసీ సమావేశంలో డిమాండ్ చేస్తామన్నారు. గతంలో ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి, ఎన్టీఆర్ చివరికి చంద్రబాబు పట్ల ప్రభుత్వాలు

మిగతా 2లో..

## జోహెరీ మోలా మిస్ వరల్డ్ 2026 కిరీటం కైవసం

వియత్నాంలోని న్హా ట్రాంగ్‌లో జరిగిన గ్రాండ్ ఫైనల్‌లో డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహెరీ మోలా మిస్ వరల్డ్ 2026 కిరీటాన్ని కైవసం చేసుకుంది. శనివారం జరిగిన గ్రాండ్ ఫైనల్‌లో పోటీపడిన ఆరుగురు ఫైనల్స్‌లో.. డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహెరీ మోలా మిస్ వరల్డ్ 2026 ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను కైవసం చేసుకుంది. మలేషియా, దక్షిణాఫ్రికా, స్పెయిన్, వియత్నాం, ఎరిట్రియా దేశాలకు ప్రాతినిధ్యం వహించిన పోటీదారులతో పాటు తుది దశకు చేరుకున్న మోలా ఈ ప్రతిష్ఠాత్మక కిరీటాన్ని దక్కించుకుంది. ఈ ఈవెంట్‌లో థాయ్‌లాండ్‌కు చెందిన మాజీ మిస్ వరల్డ్ ఓపల్ సుచాటా చువాంగ్శ్రీ కూడా తిరిగి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె ఫైనల్‌కు హాజరై.. మిస్ వరల్డ్‌గా నిలిచిన

మిగతా 2లో..






## కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ మహా ధర్నా..

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నాకు దిగింది. ఈ క్రమంలో సీనియర్ నేత వి. హనుమంతరావు (వీహెచ్) కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రజాప్రతినిధిగా ఉంటూ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడంపై వీహెచ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. "ఒక సాధారణ ఉద్యోగి వారం రోజుల పాటు విధులకు హాజరుకాకపోతే జీతం కట్ చేస్తారు. మరి ప్రజాప్రతినిధిగా ఉండి సభకు రాని కేసీఆర్‌కు జీతభత్యాలు ఎందుకు ఇవ్వాలి?" అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ తక్షణమే అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని, లేనిపక్షంలో తన పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు దూరంగా ఉంటూ ప్రజాధనాన్ని భారీగా ఖర్చు చేస్తున్నారని నిరసన వేదికపై ప్రదర్శించిన బ్యానర్లలో కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కేసీఆర్ జీతం, భద్రత,

మిగతా 2లో..

# సంపాదకీయం

## విద్యా రంగానికే జీవితం అంకితం

సర్వేపల్లి రాధాకృష్ణ (1888 సెప్టెంబరు 5 - 1975 ఏప్రిల్ 17) 1962 నుండి 1967 వరకు భారతదేశానికి రెండవ రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయ రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు. గతంలో 1952 నుండి 1962 వరకు భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా పనిచేశాడు. 1949 నుండి 1952 వరకు సోవియట్ యూనియన్‌లో భారతదేశానికి రెండవ రాయబారిగా ఉన్నాడు. 1939 నుండి 1948 వరకు బెనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి నాల్గవ వైస్-ఛాన్సలర్‌గా, 1931 నుండి 1936 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెండవ వైస్-ఛాన్సలర్‌గా కూడా ఉన్నాడు. రాధాకృష్ణన్ తులనాత్మక మతం, తత్వశాస్త్రం యొక్క 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన, విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డాడు.[1] [2] ఆయన కలకత్తా విశ్వవిద్యాలయంలో కింగ్ జార్జ్ వి చైర్ ఆఫ్ మెంటల్ అండ్ మోరల్ సైన్స్‌లో 1921 నుండి 1932 వరకు, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో స్పాల్డింగ్ చైర్ ఆఫ్ ఈస్టర్న్ రెలిజియన్ అండ్ ఎథిక్స్ కు 1936 నుండి 1952 వరకు తన సేవలనందించాడు.[3] భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టారని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో (చైనా, పాకిస్తాన్లతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశాడు. డాక్టర్ రాధాకృష్ణన్ కేవలం ఒక రాష్ట్రపతి మాత్రమే కాదు. తన జీవితంలో ఎక్కువ భాగాన్ని విద్యా రంగానికే అంకితం చేసిన నిబద్ధత కలిగిన ఉపాధ్యాయుడు, ప్రఖ్యాత తత్వవేత్త. ఆయన అనేక విద్యాసంస్థల్లో తత్వశాస్త్ర బోధకుడిగా పనిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాలకు వైస్-ఛాన్సలర్‌గా విశిష్ట సేవలందించారు. ఆ తర్వాత స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా, అనంతరం రెండవ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. విద్య గురించి ఆయన వ్యక్తపరిచిన ఆలోచనలు నేటికీ ఎంతో ప్రాసంగికమైనవి. గతంలో ఒక ఉపాధ్యాయ దినోత్సవ ప్రసంగంలో మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ డాక్టర్ రాధాకృష్ణన్ సూక్తిని గుర్తుచేసుకుంటూ.. "విద్య యొక్క అంతిమ లక్ష్యం కేవలం సమాచారాన్ని సేకరించడం మాత్రమే కాదు... మనలను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే మానసిక పరిపక్వతను, హేతుబద్ధమైన ఆలోచనా దృక్పథాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించడమే." అని పర్కొన్నారు. ఈ ఉన్నతమైన ఆలోచనే రాధాకృష్ణన్‌ను ఈ దినోత్సవానికి నిరంతర ప్రేరణగా నిలబెట్టింది. ఆయన దృష్టిలో విద్య అంటే కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలు లేదా సాంకేతిక నైపుణ్యాలకే పరిమితం కాదుజ.. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా శక్తి, తార్కిక దృష్టి, బాధ్యతాయుత పౌర భావాలను పెంపొందించడమే నిజమైన విద్య. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, 1948లో కేంద్ర ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయ విద్యా కమిషన్ (యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్)ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ దేశంలోని విశ్వవిద్యాలయ విద్య తీరుతెన్నులను కూలంకషంగా పరిశీలించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కీలక మార్పులను సూచించింది. స్వతంత్ర భారతంలో ఉన్నత విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఈ నివేదిక ఒక బలమైన పునాదిగా నిలిచింది. విశ్వవిద్యాలయ విద్య నిర్మాణం, బోధనా ప్రమాణాలు, పరిశోధనలు మరియు విద్యా నిర్వహణ వంటి రంగాలపై ఈ కమిషన్ సిఫార్సులు తీవ్ర ప్రభావాన్ని చూపాయి. తర్వాతి కాలంలో వచ్చిన కొఠారి కమిషన్ నివేదికతో పాటు, రాధాకృష్ణన్ కమిషన్ ఇచ్చిన 1948-49 నాటి నివేదిక దేశ విద్యా విధానాల రూపకల్పనకు మూలస్తంభంగా నిలిచిందని ప్రభుత్వ పత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుత విద్యాసంస్థలకు ఇచ్చే "డీమ్డ్ విశ్వవిద్యాలయాల" హోదా అనే భావన కూడా రాధాకృష్ణన్ కమిషన్ సిఫార్సుల నుంచే ఉద్భవించింది. ఉపాధ్యాయ దినోత్సవం 2026 సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో జాతీయ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. పాఠశాల విద్యా రంగానికి విశేష సేవలందించిన 48 మంది ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సెప్టెంబర్ 5న ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలను అందజేయనున్నారు. ఈ పురస్కార గ్రహీతలను జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో మూడు దశల పారదర్శక ప్రక్రియ ద్వారా ఎంపిక చేశారు. వీరు దేశంలోని 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు, ఆరు కేంద్ర ప్రభుత్వ సంస్థల పరిధికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పాఠశాల విద్య నాణ్యతను పెంచి, తమ బోధన ద్వారా విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి సత్కరించేందుకు భారత ప్రభుత్వం 1958లో జాతీయ ఉపాధ్యాయ అవార్డులను ప్రారంభించింది. భారతదేశంలో జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవానికి, ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవానికి మధ్య తేడా ఉంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఏటా అక్టోబర్ 5న నిర్వహిస్తారు. యునెస్కో ( వివరాల ప్రకారం, 1994 నుండి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఉపాధ్యాయుల స్థితిగతులకు సంబంధించి 1966లో ఐక్యరాజ్యసమితికి చెందిన ఐఎల్ఓ , యునెస్కో చేసిన చారిత్రక సిఫార్సులను ఆమోదించిన జ్ఞాపకార్థం దీనిని నిర్వహిస్తున్నారు. ఈ సిఫార్సుల ద్వారా ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతలు, శిక్షణ, నియామకం మరియు పని పరిస్థితులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రమాణాలు ఏర్పడ్డాయి. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు ఏర్పాటు చేసి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. అనేక పాఠశాలల్లో సీనియర్ విద్యార్థులే స్వయంగా ఉపాధ్యాయుల పాత్రను పోషించి జూనియర్ తరగతులకు బోధిస్తుండగా, ఉపాధ్యాయులు తమ రోజువారీ తరగతి గది బాధ్యతల నుండి కాసేపు విశ్రాంతి తీసుకుని ఈ సంబరాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈ ప్రత్యేక తేదీ భారత దేశపు గొప్ప పండితుడు, తత్వవేత్త, రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో ముడిపడి ఉంది. ఆయన 1888 సెప్టెంబర్ 5న జన్మించారు. ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకునే సంప్రదాయం 1962లో ప్రారంభమైంది. రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, ఆయన విద్యార్థులు, అభిమానులు ఆయన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. అయితే, ఆయన తన పుట్టినరోజును ప్రత్యేకంగా జరుపుకోవడానికి బదులుగా, బోధనా వృత్తిని మరియు ఉపాధ్యాయ సమాజాన్ని గౌరవించడానికి ఈ రోజును 'ఉపాధ్యాయ దినోత్సవం'గా పాటించాలని సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబరు 5 న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరంలో ఉన్న తిరుత్తణిలో తమిళనాడుకు వలస వెళ్లిన తెలుగుదంపతులు సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు.[4][5] అతను తన ముగ్గురు తోబుట్టువులలో రెండవవాడు.[6] వారి కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా సర్వేపల్లి గ్రామానికి చెందినది. ఆయన బాల్య జీవితం తిరుత్తణి, తిరుపతిలో గడిచింది. అతని తండ్రి స్థానిక భూస్వామి సేవలో సబార్డినేట్ రెవెన్యూ అధికారి. అతని ప్రాథమిక విద్య తిరుత్తణిలోని కె.వి. హైస్కూల్‌లో సాగింది. 1896లో ఆయన తిరుపతిలోని హెర్మన్స్‌బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ పాఠశాలకు తరువాత వాలాజాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మారాడు.[7] బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన.

## జోహెరీ మోలా మిస్ వరల్డ్ 2026 కిరీటం కైవసం

మొదటిపేజీ తరువాయి..

జోహెరీ మోలాకు కిరీటం పెట్టి.. టైటిల్‌ను అధికారికంగా అప్పగించారు. పోటీల తుది రౌండ్ల తర్వాత స్పెయిన్‌కు చెందిన ఎలిసబెత్ రేనెస్ అలబెర్న్ మొదటి రన్నరప్‌గా నిలవగా.. మలేషియాకు చెందిన తానుసియా చెట్టి రెండవ రన్నరప్‌గా ఎంపికయ్యారు. ఇండియా నుంచి 73వ మిస్ వరల్డ్ కాంపిటేషన్ కోసం నికితా పోర్వాల్ ట్రై చేశారు. టాప్ 40 కంటెస్టెంట్లలో నిలిచిన నికితా పోర్వాల్.. అప్పుడే పోటీ నుంచి నిష్క్రమించారు. దీంతో 73వ మిస్ వరల్డ్‌లో భారతదేశ ప్రయాణం ముగిసింది. ఫైనల్ ఈవెంట్‌లో అటెండ్ అయినా నికితా పోర్వాల్ ఒక శిల్పంలా అందమైన కార్సెట్‌ను ధరించి మిస్ వరల్డ్ వేదికపై కనిపించారు.



# అట్టర్ ఫ్లాప్ పాలన

మొదటిపేజీ తరువాయి..

ప్రతిపక్షంలో ఉన్న తమపై నిందలు వేస్తున్నారని మండిపడ్డారని తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ ఆక్రోశాన్ని అసెంబ్లీ వేదికగా బలంగా వినిపించే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాలు, రైతు భరోసా, రుణమాఫీ అమలులో జరుగుతున్న జాప్యంతో పాటు పింఛన్లు పెంచుతామని మోసం చేయడంపై ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పార్టీ నేతలకు సూచించారు. ఈ



సందర్భంగా కేసీఆర్ తన భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు. త్వరలోనే తాను ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నిర్లక్ష్యాన్ని ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. సెప్టెంబర్ 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యాక.. లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుల వద్దకు స్వయంగా వెళ్తామన్నారు. తనను రాజీనామా చెయ్ అని అనడం కాదు, ప్రజాక్షేత్రంలో తాను వెళ్లాక కాంగ్రెస్ నేతలు ఏ మాట చెబుతారో చూద్దామని బీఆర్ఎస్ ఎల్పీ భేటీలో వ్యాఖ్యానించినట్లు సమాచారం. వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెయ్యి రోజులైనా నెరవేర్చకపోవడంపై సర్కార్ తీరును అసెంబ్లీ సమావేశాల్లో ఎండగట్టాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ పిలుపునిచ్చారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనా వైఫల్యంపై బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల విజయవతంపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ ముఖ్య నేతలు, జిల్లా నాయత్వాన్ని అభినందించారు. పేదల సంక్షేమంపై కాంగ్రెస్ చేస్తున్న నిర్లిప్త వైఖరిని అసెంబ్లీ, మండలిలో గట్టిగా నిలదీయాలని దిశానిర్దేశం చేశారు. గ్రామాలు, పట్టణాల్లోని పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పిల్లల పెండ్లిళ్లు, దవాఖాన ఖర్చులు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో తమ భూమిని అమ్ముకొనే అవకాశం లేక ప్రజలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 22ఏ సమస్యపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ఉద్బోధించారు. రాష్ట్రంలో కరువు మేఘాలు కమ్ముకున్న నేపథ్యంలో మిషన్ భగీరథ లాంటి తాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రజల తాగునీటి అవసరాలను తీర్చని ప్రభుత్వానికి సిగ్గుండాలని నిప్పులు చెరిగారు. ఈ విషయంపై సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని చెప్పారు. నిరుపేద పిల్లల ఉన్నత చదువుకు అలంబనగా నిలిచే ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని కేసీఆర్ ధ్వజమెత్తారు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమస్యపై అసెంబ్లీలో విద్యార్థుల తరపున గొంతెత్తాలని సూచించారు. పాలిటెక్నిక్ విద్యను భ్రష్టు పట్టించే జీవో 97 తీసుకొచ్చిన దుర్మార్గ కాంగ్రెస్ సర్కార్‌ను అసెంబ్లీ సాక్షిగా ఎండగట్టాలని ఆదేశించారు. సాంకేతిక విద్యను అభ్యసించిన విద్యార్థులు, వృత్తి నైపుణ్యాన్ని సొంతం చేసుకొని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకుంటారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో సాంకేతిక విద్యను అందించే పాలిటెక్నిక్‌ను స్వార్థ ప్రయోజనాల కోసం బలిపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని విద్యార్థిలోకం ముందు నిలబెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ముందు నిరుద్యోగులను ఉసిగొల్పి, ఏటా 2 లక్షల ఉద్యోగాలిస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ హామీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారని, వారి తరపున బీఆర్ఎస్ సభ్యులు అసెంబ్లీలో పోరాటం చేయాలని సూచించారు. జాబ్ క్యాలెండర్ అమలు కోసం అసెంబ్లీలో గట్టిగా ప్రశ్నించాలన్నారు.

# చర్చ రచ్చేనా..?

మొదటిపేజీ తరువాయి..

ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులు, విధానపరమైన నిర్ణయాలు సభ ముందుకు వచ్చే అవకాశం ఉంది. 22ఏ నిషేధిత భూముల జాబితా, రైతుల సమస్యలు, సాగునీరు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, విశ్రాంత ఉద్యోగుల బకాయిలు సహా ప్రభుత్వం ఇచ్చిన హామీల అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశముంది. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీలో విలీనం చేసే అంశంపై చర్చ జరిగే అవకాశం ఉంది. కౌలు రైతుల సమస్య తెరపైకి వచ్చే అవకాశం ఉంది. క్యూర్-2026 బిల్లుతో పాటు పలు అంశాలు చర్చకు రానున్నాయి. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలు, సాగునీరు, రైతు సమస్యలు వంటి అంశాలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అధికార పార్టీ అటకెక్కించిందని ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని విపక్షాలు విమర్శలు ఎక్కుపెడుతున్నాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఇప్పటికే ప్రభుత్వంపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఎన్నికల హామీల అమలు, రైతుల సమస్యలు, సంక్షేమ పథకాలు, పాలన, ఆర్థిక వ్యవహారాలు తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని విపక్ష పార్టీ పేర్కొంది. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, 22ఏ సహా వివిధ అంశాలపై అసెంబ్లీ సమావేశాల్లో సర్కారును నిలదీస్తామని ఇప్పటికే కమలదళం స్పష్టం చేసింది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో ప్రధాన ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గైర్హాజరు అంశం రాజకీయంగా కీలకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ నిబంధనల ప్రకారం ఎల్‌వోపీగా ఉన్న వ్యక్తి వరుసగా 50 రోజులకు మించి శాసనసభ సమావేశాలకు హాజరు కాకపోతే ఆ హోదాను కోల్పోయే అవకాశం ఉంటుంది. అయితే కేసీఆర్ విషయంలో ఈ నిబంధన ప్రస్తుతం వర్తించదని చెబుతున్నారు. ఆయన అప్పుడప్పుడూ అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్నందున వరుసగా 50 రోజులకు పైగా గైర్హాజరైన పరిస్థితి లేదన్న వాదన ఉంది. అయినప్పటికీ ఈ అంశాన్ని రాజకీయ అస్త్రంగా ఉపయోగించేందుకు అధికార కాంగ్రెస్ సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీకి హాజరు కావడం లేదని విమర్శిస్తూ కేసీఆర్ నైతిక బాధ్యత తీసుకుని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసే అవకాశం ఉంది. కేసీఆర్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో కాంగ్రెస్ ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహించింది. ఇక ఇటీవల వివాదాస్పదంగా మారిన 22ఏ అంశం అసెంబ్లీలో మరో కీలక చర్చకు దారితీయనుంది. ఈ అంశంపై సభలో చర్చ జరగాలని బీఆర్ఎస్, బీజేపీ ఇప్పటికే స్పష్టం చేశాయి. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంతో పాటు అవసరమైతే ఎదురుదాడి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నుంచి 22ఏ అంశానికి సంబంధించి జరిగిన పరిణామాలను వివరంగా సభ ముందుంచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. మరోవైపు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ అంశం కూడా అసెంబ్లీలో ప్రధాన రాజకీయ చర్చగా మారే అవకాశముంది. వెయ్యి రోజుల పాలనను పురస్కరించుకుని కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, బీఆర్ఎస్ ఇప్పటికే ప్రభుత్వ పనితీరుపై ఛార్జిషీట్ విడుదల చేసింది. బీజేపీ కూడా వెయ్యి రోజుల పాలనలో చోటుచేసుకున్న వైఫల్యాలను సభలో ప్రస్తావిస్తామని ప్రకటిస్తోంది. దీంతో అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య దాడి, ఎదురుదాడులతో వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే అవకాశాలు ఉన్నాయి.

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

మొదటిపేజీ తరువాయి..

బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, నివాస ఖర్చుల పేరిట ఇప్పటివరకు దాదాపు రూ. 21 కోట్ల ప్రజాధనం ఖర్చయిందని పేర్కొన్నారు. ప్రజాధనాన్ని అనుభవిస్తూ ప్రజలకు, అసెంబ్లీకి దూరంగా ఉండటం ప్రజాస్వామ్య విరుద్ధమని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలనను వివరిస్తూనే, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించాయి. ఇక సోమవారం నుంచి తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు ఆరంభం కానున్నాయి. ఈ సమావేశాలకు ఒక రోజు ముందే ఈ ధర్నా జరగడం విశేషం. ఇక మరోవైపు కేసీఆర్ అసెంబ్లీకి తప్పక వస్తారని.. అయితే అది సీఎం అయ్యాకే అంటూ బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

## అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

అనుచితంగా ప్రవర్తించినప్పుడు అసెంబ్లీకి వెళ్లలేదని రావు గుర్తుచేశారు. అసెంబ్లీకి కేసీఆర్ రావాల్సిన అవసరం లేదని, ఆయన తయారుచేసిన సైనికులం తాము ప్రతి అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సిద్దిపేట జిల్లాలోని ఎర్రవల్లి ఫాం హౌస్‌లో జరిగిన బీఆర్ఎస్ ఎల్పీలో పలు అంశాలపై చర్చించిన తరువాత హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో ఏ అంశాలపై మాట్లాడాలో పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేసిన విషయాలను హరీష్ రావు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జలాలు ఎత్తిపోయకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసిన అన్యాయాన్ని ప్రశ్నించాలన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో కేసీఆర్ 80 శాతం పనులు పూర్తి చేస్తే, చిన్న పని పూర్తిచేసే 50-60 టీఎంసీల నీళ్లు రైతులు, ప్రజలకు వాడుకునే అవకాశం రాలేదన్నారు. నిషేధిత జాబితాలో ప్రైవేట్ భూములను చేర్చి 22 ఏ ద్వారా ప్రజలను ఇబ్బంది పెట్టడంపై నిలదీయాలని చర్చించినట్లు తెలిపారు. దళిత బంధు, రైతు బంధు, రుణమాఫీ, పాలిటెక్నిక్ విద్యార్థులకు సంబంధించి ఇచ్చిన జీవో 97 రద్దు చేయాలని, రాష్ట్రంలోని కరువు మండలాలపై ప్రకటన చేసి ఆదుకోవాలని డిమాండ్ చేయనున్నాం. సింగరేణి కుంభకోణాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, డీఏలు చెల్లించడం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ ఇవ్వకపోవడంతో చదువులు ఆగిపోతుండటంపై అసెంబ్లీని స్తంభింపజేసి వారికి న్యాయం జరిగేలా చేయాలని కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు హరీష్ రావు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల తరువాత కాళేశ్వరం ఎత్తిపోతల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని.. లక్ష మందితో కేసీఆర్ ప్రత్యక్షంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయం తీసుకున్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు చేయకపోవడాన్ని, నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ ప్రత్యక్షంగా పోరాటం చేయాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో స్వయంగా నాయకత్వం వహిస్తూ లక్షలాది మందితో కలిసి పోరాటం చేస్తానన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులు, మహిళలు, దళితులు, అన్ని వర్గాల వారు సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. కేసీఆర్ 24 గంటలు కరెంట్ ఇస్తే.. ఇప్పుడు 8 గంటలు కూడా కరెంట్ ఇవ్వడం లేదు. దేవుళ్ల మీద ఒట్టుపెట్టి రుణమాఫీ ఎగ్గొట్టారు. రైతులకు ఎరువులు దొరకక కన్నీళ్లు పెట్టుకుని తిరగబడుతుంటే.. కేసీఆర్ రాజీనామాకు రేవంత్ డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల్లో నెగ్గగానే పింఛన్ రూ.4 వేలు చేస్తానని మూడేళ్లుగా మోసం చేసిన సీఎం రాజీనామా చేయాలన్నారు. హామీ ఇవ్వకున్నా రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ, కేసీఆర్ కిట్ సహా పలు పథకాలు ఇచ్చిన వ్యక్తి కేసీఆర్. కానీ ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చని రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలని అన్ని వర్గాల వారు డిమాండ్ చేస్తున్నారు. కేసీఆర్ తయారుచేసిన సైనికులం మేం. మా ప్రశ్నలకే సమాధానాలు చెప్పలేకపోతున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రావాలా. మనదేశంలో పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు సరిగ్గా వ్యవహరించక, ప్రతిపక్ష నేతలకు గౌరవం ఇవ్వడం లేదు. రాష్ట్రం తెచ్చిన నేత కేసీఆర్ చావును ఎవరైనా కోరుకుంటారా.. కానీ సీఎం రేవంత్ పలుమార్లు అదే కోరుకున్నారు. వడివేలు లాంటి పదాలు వాడటం, మావోడు పైల్మాన్ అని సీఎం రేవంత్ రెడ్డి చిల్లర మాటలు కేసీఆర్ విని, చర్చల్లో పాల్గొనాల్సిన అవసరం లేదు. కేసీఆర్ చేసిన సైనికులం మేం వెళ్లి అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలం కేసీఆర్‌కు చెప్పాం. మీ సోదరుడు తిరుపతి వార్డ్ మెంబర్ కూడా కాదు. ఆయనకు నలుగురు గన్ మెన్లు ఇచ్చి సెక్యూరిటీకి రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నావు. ప్రతిపక్షాలు కాదు, ఏపీకి చెందిన నేతలకు సైతం తెలంగాణలో కేసీఆర్ రక్షణ కల్పించారు. బీఆర్ఎస్ ప్రతి అంశంపై చర్చకు సిద్ధంగా ఉందని' హరీష్ రావు స్పష్టం చేశారు.

## ట్రాన్స్‌జెండర్ల ఆగడాలపై డీజీపీ సీరియస్

మొదటిపేజీ తరువాయి..

చేపట్టాలని అన్ని కమిషనరేట్ల సీపీలను ఆదేశించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్‌లోని చింతల్‌లో ఓ గృహప్రవేశ వేడుకలో ట్రాన్స్‌జెండర్లు రూ. 50,000 డిమాండ్ చేసిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో డీజీపీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సెప్టెంబర్ 4న చింతల్ ప్రాంతంలో ఓ కుటుంబం తమ నూతన గృహంలోకి ప్రవేశించేందుకు రాగా, కొందరు ట్రాన్స్‌జెండర్లు వారిని అడ్డుకున్నారు. ఇంట్లోకి వెళ్లాలంటే రూ. 50,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. అంత మొత్తం ఇచ్చుకోలేమని బాధితులు చెప్పినా వినకుండా అసభ్యంగా ప్రవర్తించి, శాపనార్థాలు పెట్టారని బాధితురాలు వీడియో ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా వ్యాపించడంతో, ఇలాంటి వసూళ్ల దందాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు పోలీసులను కోరారు. ఈ ఘటనపై స్పందించిన డీజీపీ సీవీ ఆనంద్, ఇటీవల కాలంలో ఇలాంటి ఫిర్యాదులు తన దృష్టికి వస్తున్నాయని అంగీకరించారు. తాను హైదరాబాద్ సీపీగా ఉన్నప్పుడు కూడా ఇలాంటి బెగ్గింగ్ రాకెట్లు, బలవంతపు వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నియంత్రించినట్లు గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ అదే తరహా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అదే సమయంలో, ట్రాన్స్‌జెండర్ల జీవనోపాధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని డీజీపీ ప్రస్తావించారు. ప్రభుత్వ చొరవతో ఎందరో ట్రాన్స్‌జెండర్లు ట్రాఫిక్ అసిస్టెంట్లుగా, ఇతర విభాగాల్లో ఉద్యోగాలు పొంది ఎలాంటి ఫిర్యాదులు లేకుండా మంచి పేరు తెచ్చుకుంటున్నారని ఆయన వివరించారు.

## 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

పర్యటనలో భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు. "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్ ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం. 2014 కంటే ముందు, నార్కోటిక్స్ (మాదక ద్రవ్యాల)పై పోరాటం చాలా వరకు చిన్న చిన్న విభాగాలుగు, ఒంటరిగానే సాగింది. అప్పట్లో ఏజెన్సీలు చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవి. కానీ మా ప్రభుత్వం ఈ పోరాటాన్ని జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన అంశంగా తీసుకుంది" అని అమిత్ షా అన్నారు. 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారతే మా లక్ష్యం. అందుకే డ్రగ్స్ అక్రమ రవాణా, నిధుల సమీకరణ నుంచి పునరావాసం వరకు మొత్తం మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌ను నిర్మూలించడానికి కేంద్రం ఒక పక్కా వ్యూహాన్ని అవలంబిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రత్యేక మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌లను (ఏఎన్‌టీఎఫ్) ఏర్పాటు చేశాం. స్థానిక పోలీసులను జాతీయ వ్యూహంతో అనుసంధానించాం. అంతేకాదు మాదక ద్రవ్యాల నియంత్రణ బ్యూరో కేడర్‌ను పునర్వ్యవస్థీకరించి, దాని సిబ్బందిని, కార్యాచరణ సామర్థ్యాలను పెంచడం ద్వారా బలోపేతం చేశామని అమిత్ షా చెప్పారు. "మా ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిరోధక ప్రచారం చేస్తుంది. అవగాహన, చికిత్స, కౌన్సిలింగ్, పునరావాసం, జీవనోపాధి అవకాశాలను అనుసంధానిస్తాం. అంతేకాదు డ్రగ్స్‌కు బానిసలైన వ్యక్తులకు మద్దతు ఇవ్వడానికి 1933 మానస్ హెల్ప్‌లైన్‌ను ప్రవేశపెట్టాం. ఈ రాజకీయ సంకల్పం, సమన్వయంతో కూడిన చర్యలతో 2029 నాటికి మాదకద్రవ్య రహిత భారత్‌ను సాధించడమే లక్ష్యంగా మోదీ సర్కార్ పనిచేస్తోంది" అని అమిత్ షా స్పష్టం చేశారు. ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని అమిత్ షా అన్నారు. అందుకే ఇప్పుడు ఆ ప్రాంతం అభివృద్ధి సాధిస్తూ, ప్రగతి పథంలో పయనిస్తోందని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో వేర్పాటువాద భావనలు తగ్గాయని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు.

## కొత్త శిఖరాలకు భారత్- ఫ్రాన్స్ సంబంధాలు

### స్వామినారాయణ మందిర్‌ను ప్రారంభించిన మోదీ

భారత్- ఫ్రాన్స్ సంబంధాలు ఇటీవలి కాలంలో కొత్త శిఖరాలకు చేరుకున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇరు దేశాల మధ్య బంధం కేవలం వ్యూహాత్మక భాగస్వామ్యానికే పరిమితం కాదని, సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న సాంస్కృతిక, రాజకీయ సంబంధాలే దానికి బలమైన పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు. పారిస్‌లో నిర్మించిన బీఏపీఎస్ స్వామినారాయణ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'నా మిత్రుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో కలిసి ఇరు దేశాలు ఒక ప్రత్యేక ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మిస్తున్నాయి. సాంకేతిక, ఏఐ, రక్షణ రంగాల నుంచి అంతరిక్షం, వాతావరణ పరిరక్షణ వరకు ఇరు దేశాలు కొత్త ఉత్సాహంతో కలిసి పనిచేస్తున్నాయి. మేం 2026ను ఇండియా-ఫ్రాన్స్ ఇయర్ ఆఫ్ ఇన్నోవేషన్‌గా జరపుకుంటున్నాం. రెండు దేశాల మధ్య సంయుక్త సంస్థలు, జాయింట్ వెంచర్లకు అవకాశాలపై ప్రస్తుతం విస్తృతంగా చర్చ జరుగుతోంది' అని ప్రధాని మోదీ తెలిపారు.



## మంత్రి జూపల్లికి కలెక్టర్ ఘన స్వాగతం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6, (ప్రజాజ్యోతి) :** వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆదివారం బాసరకు వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఘన స్వాగతం పలికారు. బాసర రాజన్న అతిథి గృహంలో మంత్రికి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం పోలీసు అధికారులు మంత్రికి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.వెంకటేశ్వర్లు, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గురుభక్తితో పూర్వ విద్యార్థుల సేవా కార్యక్రమం

- పాఠశాలలకు విద్యా సామగ్రి పంపిణీ



**తిర్యాణి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):** మండలానికి చెందిన ఉపాధ్యాయులు మార్సుకోలా గోపాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన పూర్వ విద్యార్థులు శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఉమ్మడి మంగి ప్రాంతంలోని తాటిగూడ, ఎర్రబండ, తోయారిట్, కౌటాగాం, ములకలమంద గ్రామాల్లోని పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ప్లేట్లు, పెన్నులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని అందజేశారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి అడా కృష్ణ మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువు జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. గురువుపై తమకున్న గౌరవానికి ఈ కార్యక్రమం ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సేవను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తిర్యాణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొట్నాక గణపతి, ములకలమంద సర్పంచ్ కూడ్మేత హన్మంత్ రావు, ఉప సర్పంచ్ అర్కా మల్లేష్, ప్రధానోపాధ్యాయులు రాయిసిడం శ్రీహరి, ఎఫ్‌బీవో కోవా మారుతి, సీఆర్టీ ఉపాధ్యాయులు అడా కృష్ణ, రాయిసిడం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ

- అర్హులైన కుటుంబాలకు సంక్షేమ పథకాలు సులభతరం
- షాప్ నంబర్--2 పరిధిలో లబ్ధిదారులకు కార్డుల అందజేత



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 6 ప్రజా జ్యోతి :** జిల్లా క్రైమ్ రిపోర్టర్ మున్నా ఖాన్ కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండలంలోని షాప్ నంబర్--2 పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నాలి నారాయణ, గ్రామ పటేల్ వాడే రవీందర్, జీపీవో వసంత్‌రావు, గ్రామ పెద్దలు కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి రేషన్ కార్డులు మంజూరు చేయడం ద్వారా వారికి అవసరమైన నిత్యావసర సరుకులతో పాటు వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటోందని వారు తెలిపారు.

రేషన్ కార్డు కుటుంబానికి ముఖ్యమైన గుర్తింపు పత్రంగా ఉపయోగపడుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఇది ఎంతో ఉపకరిస్తుందని పేర్కొన్నారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు రేషన్ కార్డు పొందని కుటుంబాలు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్డుల పంపిణీతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, లబ్ధిదారులు, స్థానికులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి







- ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజం సురేష్
- ఖానాపూర్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగాఘనంగా ఉట్టికొట్టుడు కార్యక్రమం విజేత పద్మావతి నగర్

**ఖానాపూర్ సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి) :** సనాతన హిందూ ధర్మాన్ని సప్రదాయాలను కాపాడు కోవాలని హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజం సురేష్ అన్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని ఖానాపూర్ పట్టణంలో శనివారం అర్ధరాత్రి వరకు భక్తులు కోలోహలం లో ఉట్టికొట్టుడు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆలయంలో ఆగమ పండితులు స్థానచార్యులు శ్రీ చక్రపాణి నరసింహమూర్తి స్వామివారికి వేదోక్త అర్చనలు చేసి కార్యక్రమం ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక, ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి రమేష్, కమిటీ సభ్యులు పాకుడు గుంజలకు పూజలు నిర్వహించిన అనంతరం పిల్లలు, యువకులు ఉత్సాహంగా గుంజ పాకారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చేర్మెన్ అంకం మౌనిక కౌన్సిలర్, బొప్పరపు సత్యవతి

అనంతరం, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కూడా ఉట్టికొట్టుడు కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎస్.ఐ. రాహుల్ గౌక్వాడ్ పర్యవేక్షణలో కార్యక్రమాలు సజావుగా సాగాయి. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, కోశాధికారి ఉషాకోల సుధాకర్, సభ్యులు లింగాల రాము, తుమ్మనపెల్లి లక్ష్మణ్, వెన్నం అంజయ్య, నడిమెట్ల రమేష్, కుందారపు నారాయణ, రామ్ చిన్న భీమన్న, రామన్వేష్, లింగాల లక్ష్మణ్, శంకర్, హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్, వ్యవస్తా పాకులు బుక వెంకటేశ్వర్లు,బిసి రాజన్న పడాల రాజశేఖర్ శెట్టి శ్యామ్ మోహన్ రావు రాపెల్లి రాజు రాచమల్ల రాజశేఖర్ బిసి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాసరలో రూ.354 కోట్లతో శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ సమగ్ర అభివృద్ధికి శ్రీకారం







- రూ.20 కోట్లతో పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తాం
- మంత్రి జూపల్లి కృష్ణారావు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా వచ్చే ఏడాది జూన్ 27 నుంచి నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో విస్తృత ఏర్పాట్లు చేపడుతోందని రాష్ట్ర మద్యం, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పుష్కరాలకు ఏడాది ముందుగానే మౌలిక వసతులు, పుష్కర ఘాట్లు, ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.

ఆదివారం బాసరలో పర్యటించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పుష్కర ఘాట్ల నిర్మాణం, విస్తరణ, మరమ్మతులు, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గోదావరి నదీమాతకు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రూ.354 కోట్లతో చేపట్టనున్న ఆలయ సమగ్ర అభివృద్ధి, నూతన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. భవిష్యత్‌లో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక వసతులను ముందుగానే ఏర్పాటు చేయాలని సూచించారు.

గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యం, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పుష్కర ఘాట్లను అవసరమైన మేరకు విస్తరించడంతో పాటు, కొత్త ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టాలని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. మహిళల కోసం ప్రత్యేక డ్రెస్సింగ్ రూములు, మరుగుదొడ్లు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రధాన పుష్కర ప్రాంతాల్లో 24 గంటల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అవసరమైన వైద్యులు, అత్యవసర మందులు, అంబులెన్స్‌లను ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి సూచించారు.

భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, దేవాదాయ, వైద్య, మున్సిపల్ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పుష్కర ప్రాంతాల్లో నిరంతర పారి శుధ్య నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించాలని, భక్తులకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు, మరుగు దొడ్లు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆలయ ఈవో కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ఏడాది ముందుగానే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పుష్కరాల కోసం దాదాపు రూ.1,000 కోట్లతో వివిధ అభివృద్ధి, మౌలిక వసతుల పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. పుష్కరాల ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రజాభవన్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

బాసరతో పాటు గోదావరి నదీ తీర జిల్లాల్లోని మొత్తం 12 ప్రాంతాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. పుణ్యస్నానాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఘాట్ల అభివృద్ధితో పాటు భద్రతా చర్యలను పటిష్ఠం చేయనున్నట్లు చెప్పారు. పుష్కరాల కోసం చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. పనుల నాణ్యత, పురోగతిని నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమించినట్లు వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

పుష్కరాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించాలని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బాసర గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, పుష్కర ఘాట్ల అభివృద్ధి, శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన మ్యాపులు, ప్రతిపాదనలు, పనుల పురోగతిని మంత్రి జూపల్లి కృష్ణారావుకు వివరించారు. నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి, పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, ఆలయ ఈవో అంజనా దేవి, తహసీల్దార్ పవన్ చంద్ర, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ లెక్చరర్ అవార్డు అందుకున్న ధర్మ గడ్డ శ్రీనివాస్



**ఖానాపూర్ సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి) :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వివిధ విద్య రంగాల్లో ఉత్తమ సేవలతో పాటు ఉత్తమ విద్యా బోధనలు అందించిన ఉపాధ్యాయులకు అధ్యాపకులకు నిర్మల్ జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం ఉత్తమ ప్రశంస పత్రాలతో పాటు అవార్డులు అందించారు దీనికి గాను నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న నిర్మల్ వెంకటాపూర్‌కు చెందిన ధర్మ గడ్డ శ్రీనివాస్ కు అవార్డు దక్కింది ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ మాధ్యమిక విద్యాధికారి పరశురాం జిల్లా విద్యాధికారి దర్శనం భోజనం చేతుల మీదుగా సన్మానించబడి ప్రశంస పత్రంతోపాటు మెమొంటోను అందుకున్నారు ఈ మేరకు ధర్మ గడ్డ శ్రీనివాస్‌ను కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందితోపాటు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు మిత్రులు అభినందించారు ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు.

## తర్ణం (బి)లో ఘనంగా 'నవోల' పండుగ



**నేరడిగొండ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** మండలంలోని తర్ణం (బి) గ్రామంలో ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం 'నవోల' పండుగను కుంరం పరివార్ కుటుంబ సభ్యులంతా కలిసి ఆదివారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కుంరం కుటుంబ పెద్దలు మాట్లాడుతూ.. తమ ఆదివాసీ సాంప్రదాయం ప్రకారం కొత్త పంటలను విత్తకముందు, అలాగే పంటల కోతలు ప్రారంభించే ముందు 'నవోల' పండుగను భక్తిశ్రద్ధలతో, నియమనిష్ఠలతో జరుపుకోవడం ఆచారంగా వస్తోందని తెలిపారు. ఈ పండుగ పూర్తి చేసిన తర్వాతే కూరగాయలతో పాటు ఎలాంటి పంటనైనా కోయడం (చేతికి తీసుకోవడం) జరుగుతుందని వివరించారు. ప్రకృతిని, పంటలను పూజించడం తమ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కుంరం భీమ్రావు, పటేల్ తులసీరామ్, గంగారాం, అమృత రావు, సుదర్శన్, రామారావు, ఇంద్రు, శంకర్, మధుకర్, సంతోష్ తదితర కుంరం కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## జప్తు చేసిన ప్రభుత్వ వాహనం, సామగ్రి విడుదల

హైకోర్టు ఆదేశాలతో అటవీ కార్యాలయాలకు అప్పగింత

**జన్నారం, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** జప్తు చేసిన అటవీశాఖ ఆస్తులను హైకోర్టు ఆదేశాలతో తిరిగి అటవీశాఖకు అప్పగించినట్లు జన్నారం ఎఫ్డీవో రామ్మోహన్ తెలిపారు. ఆదివారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎఫ్డీవో రామ్మోహన్ మాట్లాడుతూ జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని తాళ్లపేట అటవీ రేంజ్‌లో గతంలో పనిచేసిన ఇద్దరు తాత్కాలిక ఉద్యోగులు తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ, వేతనాల చెల్లింపు కోసం పారిశ్రామిక ట్రిబ్యునల్-కమ్-లేబర్ కోర్టు, గోదావరిఖనిని ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ విషయమై నమోదైన కేసులకు సంబంధించి కోర్టు ఉత్తర్వుల మేరకు జన్నారం డివిజన్, తాళ్లపేట రేంజ్ కార్యాలయాలకు చెందిన కొన్ని ప్రభుత్వ ఆస్తులను జప్తు చేశారు. జూన్ 10 2025లో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు 03.07.2025న అటవీ శాఖకు చెందిన ఆస్తులను జప్తు చేయగా, ఇందులో జన్నారం డివిజన్ కార్యాలయానికి చెందిన మహీంద్రా బొలెరో వాహనం, కంప్యూటర్ పరికరాలు, ఇన్వర్టర్, బ్యాటరీలు, కార్యాలయ ఫర్నీచర్, అలాగే తాళ్లపేట రేంజ్ కార్యాలయానికి చెందిన కుర్చీలు, కంప్యూటర్ టేబుల్ ఉన్నాయి. ఈ విషయమై జన్నారం అటవీ అధికారులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు స్టే మంజూరు చేసింది. అనంతరం జప్తు చేసిన ఆస్తుల విడుదల కోసం దాఖలు చేసిన అప్లికేషన్‌ను అనుమతిస్తూ, 10.06. 2025న జప్తు చేసిన ఆస్తులను విడుదల చేయాలని 04.08.2026న పారిశ్రామిక ట్రిబ్యునల్-కమ్-లేబర్ కోర్టు, గోదావరిఖనిని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో చైర్మన్, పారిశ్రామిక ట్రిబ్యునల్-కమ్-లేబర్ కోర్టు, గోదావరిఖని సెప్టెంబర్ 1 2026న విడుదల వారెంట్ ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం ఈ నెల 3వ తేదీన జప్తు చేసిన ప్రభుత్వ వాహనం, కంప్యూటర్ పరికరాలు, ఇతర కార్యాలయ సామగ్రిని విడుదల చేసి తిరిగి ఆయా కార్యాలయాలకు తరలించినట్లు అటవీ డివిజనల్ అధికారి రామోహ్మన్ తెలిపారు.





## పేదింట స్లాబ్.. సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇంటికి స్లాబ్..
పేద కుటుంబంలో ఆనందం సెండే దత్తు




**ఆసిఫాబాద్, సెప్టెంబరు 6 ప్రజాజ్యోతి :** పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం అవుతున్న వేళ గుండి గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామ పంచాయతీ పరిధిలో దేశవేణి నాగమణి--మొండయ్య దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులను గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సెండే దత్తు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 6వ వార్డు సభ్యుడు చెన్నవేని రాజేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా సభ్యుడు తిరుసుల్ల సత్తన్న, మాజీ ఏఎంసీ డైరెక్టర్ దాన్పెల్లి శ్యాంరావు, మాజీ ఉపసర్పంచ్ భారతి, ఏఎంసీ డైరెక్టర్ మోహర్లే విశ్వనాథ్, పెద్దగొల్ల చెన్నవేని అనేష్, సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యుడు రాజు పాల్గొన్నారు.

# నాలుగు నెలలకే దెబ్బతిన్న రూ.42 లక్షల కాలువ!

- నాసిరకం పనులపై గ్రామస్తుల ఆగ్రహం.. అధికారుల పర్యవేక్షణపై అనుమానాలు
- కొత్త పంచాయతీ, పాఠశాల భవనాలు, ఇళ్లకు ముప్పు
- ప్రమాదం పొంచి ఉన్నా పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ డిమాండ్
- స్పందించకుంటే కలెక్టరేట్, ఎమ్మెల్యే, మంత్రి ఇళ్ల ముట్టడి



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 6 ప్రజాజ్యోతి :** ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనుల నాణ్యతకు ఇదో నిదర్శనం. రూ.42 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేసిన కుమురం భీం ప్రాజెక్టు కుడి కాలువ నాలుగు నెలలు గడవకముందే వర్షాలకు కృంగిపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న మాణిక్ గుడ గ్రామపంచాయతీని ఆనుకుని ఉన్న ఈ కాలువ భారీ వర్షాలకు దెబ్బతినడంతో కాలువకు ఆనుకుని ఉన్న సీసీ రోడ్డు సైతం కొట్టుకుపోయింది. దీంతో కాలువ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

**ప్రత్యేక బడ్జెట్ నుంచి రూ.42 లక్షలు :** మాణిక్ గుడ గ్రామపంచాయతీ పరిధిలో కుమురం భీం ప్రాజెక్టు కుడి కాలువ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక బడ్జెట్ నుంచి సుమారు రూ.42 లక్షలు మంజూరు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించి రివెట్‌మెంట్, కాలువ పరిరక్షణ తదితర పనులు చేపట్టారు. అయితే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పనులు పూర్తయిన కొద్ది నెలల్లోనే కాలువ దెబ్బతినడంతో ప్రభుత్వ నిధుల వినియోగంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**వర్షం పడితే చాలు.. భయమే! :** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కాలువలోకి పెద్దఎత్తున వరదనీరు చేరడంతో కాలువ గట్టు ఒక్కసారిగా కృంగిపోయింది. కాలువకు ఆనుకుని నిర్మించిన సీసీ రోడ్డు సైతం వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. దీంతో కాలువ మరింత విస్తరించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కాలువ ప్రభావం కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, పాఠశాల భవనం, సమీపంలోని ఇళ్ల వరకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయపడుతున్నారు.

**పట్టించుకునే నాథుడు లేరా? :** కాలువ కూలిపోయి గ్రామానికి ముప్పు పొంచి ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన స్థాయిలో స్పందించడం లేదని డీవైఎఫ్ఐ నాయకులు మండిపడ్డారు. ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జి మంత్రి, సంబంధిత ప్రజాప్రతినిధులు గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని డిమాండ్ చేశారు.

**కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి :** ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42 లక్షల నిధులతో చేపట్టిన పనులు ఇంత తక్కువ సమయం లోనే దెబ్బతిన డంపై సమగ్ర విచారణ జరపాలని డీవైఎఫ్ఐ నాయకులు కోరారు. పనుల నాణ్యతను పరిశీలించి బాధ్యులైన కాం ట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాసిరకం పనుల కారణంగానే కాలువ కూలిపోయిందా? పనుల సమయంలో అధికారులు సరైన పర్యవేక్షణ చేశారా? నిధుల వినియోగం నిబంధనల ప్రకారం జరిగిందా? అనే అంశాలపై విచారణ జరపాలని కోరుతున్నారు.

**గ్రామానికి శాశ్వత రక్షణ కల్పించాలి :** కాలువకు తాత్కాలిక మరమ్మతులు చేయడం కాకుండా శాశ్వత ప్రాతిపదికన రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాలువకు బలమైన రిటైనింగ్ వాల్, రివెట్‌మెంట్ నిర్మించి వరదనీరు గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా పాఠశాల, పంచాయతీ భవనం, ఇళ్లకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**స్పందించకుంటే ముట్టడి :** సమస్యపై అధికారులు వెంటనే స్పందించి కాలువకు మరమ్మతులు చేపట్టి గ్రామానికి రక్షణ కల్పించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి గొడిసెల కార్తీక్, జిల్లా కోశాధికారి దుర్గం నిఖిల్ డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, పనుల నాణ్యతపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే గ్రామస్తులను సమీకరించి కలెక్టరేట్ ముట్టడితో పాటు ఎమ్మెల్యే, ఇన్‌చార్జి మంత్రి నివాసాల ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

"శంకర "కంటి ఆస్పత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహణ

మహమ్మదాబాద్ సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి)
మండల కేంద్రం లోని బాలుర ఉన్నత పాఠశాల లోఆదివారం హైదరాబాద్ శంకర కంటి ఆస్పత్రి వైద్య బృందం పలువురికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు



చేయించు కోవ డానికి మొత్తం 152 మంది హాజరయ్యారు. వీరిలో 26 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ లో శంకర కంటి ఆస్పత్రికి తరలించి ఆపరేషన్ పూర్తయ్యాక రెండు రోజుల్లో తిరిగి వారి సొంత గ్రామాలకు ఆస్పత్రి వారే చేర వేస్తారని నిర్వాహకుడు రాహత్ అలీ తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ మరియా, తులసి ఆయాన్ తో పాటు మాజీ ఎం పి పి శాంతి రంగ్యా, డి సి సి సభ్యులు అనంతయ్య గుప్తా, వేణు గౌడ్ లాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ల గళం....... గౌరవ వేతనమే లక్ష్యం!

మహమ్మాదాబాద్ సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి )
స్థానిక సమస్యల పరిష్కారం లో కీలక పాత్ర పోషిస్తున్న వార్డు సభ్యుల సంక్షేమనికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, నెలకు గౌరవ వేతనంమంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి వార్డు సభ్యుల ఫోరం అధ్యక్షురాలు



నాగబెల్లి జ్యోతి మహేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మహబూబ్నగర్ జిల్లా ఇంచార్జి చిన్నారెడ్డి మాట్లాడుతూ త్వరలో మండల కమిటీలు పూర్తి చేసి జిల్లా లో ఉన్న వార్డు సభ్యుల సమస్య లు సంక్షేమసాధనకు గౌరవ వేతన సాధన కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వార్డు సభ్యుల లీగల్ టీం తో పాటు అన్ని జిల్లాల ఇంచార్జ్ లు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

పుల్గర్‌చర్లకు మంచి పేరు తెచ్చిన నరేష్ యాదవ్‌కు అభినందనల వెల్లువ

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్ : మండల పరిధిలోని పుల్గర్‌చర్ల గ్రామానికి చెందిన బత్తుల నరేష్ యాదవ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంతో ఆయనను



బీఆర్ఎస్ నాయకులు బాబిరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బాబిరెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తికి నరేష్ యాదవ్ అందిస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడి పురస్కారం లభించడం ఎంతో గర్వకారణమన్నారు. తన సేవలతో పుల్గర్‌చర్ల గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వడ్డే తిరుపతయ్య, నరేష్, వడ్డే శీను, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాక్ ఉద్యోగుల సంకల్ప సభ విజయవంతం

-- సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సనాతన భాగస్వామి


నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
ఈరోజు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్, హైదరాబాద్ లో జరిగిన సభలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులు భారీ ఎత్తున తరలివచ్చి ఉద్యోగుల సంకల్ప యాత్రను విజయవంతం చేశారని సీపి ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి అన్నారు.
ఇందులో తెలంగాణ జాబ్ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్తున్నారని తద్వారా ఎక్కువ ఫలితాలు వస్తున్నాయని ప్రజలకు ప్రభుత్వానికి ఉద్యోగులు వారిదిగా ఉంటున్నారని ఉద్యోగుల పిఆర్సి డి ఏ లను వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు అదేవిధంగా ప్రభుత్వం దగ్గర ఉన్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్శన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి, రాష్ట్ర నాయకులు ఈశ్వర్, సందీప్, మురుగప్ప, అనిల్ పటోళ్ల, మల్లేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు



# పెద్ద చింతరేవులలో వైభవంగా సుదర్శన చక్ర మండల పూజ

★ ఉడిపి పలిమార్ పీఠాధిపతుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు

గద్వాల సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల గ్రామంలో 15వ శతాబ్దంలో వ్యాసరాయల వారి కాలంలో స్వయంభువుగా వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఉడిపి పలిమార్ మఠం పీఠాధిపతుల చాతుర్మాస్య మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఆదివారం బ్రహ్మముహూర్తంలో పంచామృతం,సుగంధ ద్రవ్యాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఆద్య చక్రవర్తి కేశవాచార్యులు తెలిపారు.ఉడిపి పలిమార్ మఠం పీఠాధిపతులు శ్రీ 1008 శ్రీ విద్యాధిశ తీర్థ శ్రీపాదులు,శ్రీ 1008 శ్రీ విద్యారాజేశ్వర తీర్థ శ్రీపాదులు 30వ,రోజు చాతుర్మాస్య వ్రత దీక్షలో భాగంగా నిత్య పూజలు,హోమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉడిపి మఠ పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య సుదర్శన చక్ర మండల పూజను శాస్త్రోక్తంగా,వైభవంగా నిర్వహించారు.శ్రీకృష్ణుని సన్నిధిలో సుదర్శన చక్రాన్ని ఆవాహన చేసి సుదర్శన అష్టకం,సుదర్శన మంత్రాలను పఠిస్తూ వివిధ పుష్పాలు,బిల్వదళాలు, ప్రత్యేక పూజా సామగ్రితో పీఠాధిపతుల సమక్షంలో పూజలు నిర్వహించారు.సుదర్శన చక్ర పూజలో పాల్గొని దర్శనం చేసుకున్న భక్తులకు దుష్టశక్తుల నివారణ,ఆపదల నుంచి రక్షణ,ఆరోగ్యం,మానసిక ప్రశాంతత,కార్యసిద్ధి,ధర్మరక్షణ,భగవాన్ శ్రీకృష్ణుని అనుగ్రహం లభిస్తాయని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.నిత్య పూజల్లో భాగంగా గోపూజ, నవగ్రహ హోమం,పవమాన హోమాలను భక్తులచే నిర్వహించారు.పీఠాధిపతులు భాగవతం, రామాయణంపై ప్రవచనాలు చేశారు.ఆదివారం కావడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అనంతరం పీఠాధిపతులు భక్తులకు తీర్థప్రసాదాలు,మంత్రాక్షతలు, ఫలాలను పంపిణీ చేశారు.వేద పండితులు భక్తులకు వేద ఆశీర్వచనం,వేద ఘోష నిర్వహించారు.పెద్ద చింతరేవుల అన్నప్రసాద ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నప్రసాదం పంపిణీ చేశారు.సెప్టెంబర్ 25న భాద్రపద పౌర్ణమి వరకు పెద్ద చింతరేవులలో పీఠాధిపతుల చాతుర్మాస్య దీక్షలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.పూజల్లో పాల్గొనదలచిన భక్తులు 9959251123,9949789241, 9440807109,9440770020 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆద్య వామనాచారి,ఆద్య కిష్టాచారి,ఆద్య మధ్వాచారితో పాటు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,కర్ణాటక ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

పారిశుద్ధ్య కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను దారి మళ్లించిన రాష్ట్ర ప్రభుత్వం.
పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల ఒకటో తారీకుని జీతాలు చెల్లించాలి.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.
మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు, వీపనగండ్ల కల్వరాల గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరిచి పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల హామీ మేరకు 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన హామీలను నెరవేర్చాలని, కనీస గౌరవ వేతనం వెంటనే పెంచి చెల్లించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. పారిశుద్ధ్య కార్మికుల హక్కుల కోసం బిఆర్ఎస్ పార్టీ అండగా



మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే 100 రోజుల్లో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, వారికి తగిన గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చి ఇంతకాలం గడిచినా ఆ హామీలను అమలు చేయకుండా పారిశుద్ధ్య కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.
ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస గౌరవ వేతనం కూడా అందించకపోవడం బాధాకరమని అన్నారు. సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్మికుల శ్రమను గుర్తించి వారికి గౌరవప్రదమైన వేతనం, ఉద్యోగ భద్రత, అవసరమైన రక్షణ పరికరాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పారిశుద్ధ్య కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ, వారి శ్రమకు తగిన గౌరవం ఇవ్వకపోవడం సరికాదని విమర్శించారు.కాంగ్రెస్



నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే మరిన్ని ప్రజా ఉద్యమాలు చేపడతామని బి ఆర్ ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు జున్ను నారాయణ ముంత శివ మాల కురుమయ్య శేఖర్ మీసాల శివ జుర్రు నారాయణ రఘునాథ్ రెడ్డి దయాకర్ రెడ్డి, గురక కుమార్, స్వాములు ,గురక వెంకటేష్, బండారి బాబు, గణేష్, నాగరాజు, నగరాల అంజి ,గొంది నరసింహరెడ్డి. శ్రీనివాసులు, రవీందర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాలెం "ఆదర్శ పాఠశాల" పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

–డా.శ్రీనివాస్ ను సన్మానించిన బాల్య మిత్రులు

నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 06 : (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల పరిధిలో ని పాలెం గ్రామంలో గల ఆదర్శ ఉన్నత పాఠశాల 1987–88 పదోతరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బాలాజీ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సం దర్భంగా ఎన్నో ఏళ్లతరువాత కలుసుకున్న బాల్య మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను నెరవేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ శుభ సందర్భంగా మా ర్షల్ ఆర్ట్స్ లో రెండు సార్లు గిన్నిస్ బుక్ అఫ్ వర ల్డ్ రికార్డు సాధించిన డా.తెప్ప శ్రీనివాస్ ను బాల్య మిత్రులు ఘనంగా సన్మానించారు.అనంతరం డా. శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితుల చే తుల మీదుగా సన్మానం అందుకోవడం అదృష్టం గా భావిస్తున్నానని,బాల్య మిత్రుల ఆత్మీయ కల యిక ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు. ఈ సందర్భంగా బాల్య స్నేహితులు మాట్లాడుతూ మా చిన్ననాటి స్నేహితుడైన తెప్ప శ్రీనివాస్ చేసిన సమాజ సేవలకు డాక్టరేట్ లభించుడం అభినంద నీయమని, సుబ్బయ్య పాలెం గ్రామానికి శ్రీనివాస్ మరో ఆణిముత్యమని పాలెం గ్రామానికే గర్వకార ణమని కొనియాడారు. చిన్ననాటి నుండి మార్షల్ ఆర్ట్స్ పై ఆసక్తితో సాధన కొనసాగిస్తూ అనేక సం వత్సరాలుగా విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్ష ణ ఇస్తూ తన ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చాటుకున్నందుకు మిత్ర బృందం అభి నందనలు తెలుపుతున్నామని,గిన్నిస్ వరల్డ్ రికా ర్డ్ సాధించిన మా బాల్యమిత్రుడు మాకెంతో గర్వ కారణమని కొనియాడారు.అదేవిదంగా లయన్స్ క్లబ్ మరియు"సేవా ఫౌండేషన్"ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల ను,సమాజసేవకు ఆయన చేసిన కృషికి లభించిన డాక్టరేట్ సందర్భంగా అభినందిస్తున్నట్లు స్నేహితు లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలెం గ్రామ ప్రజ లు,నేతాజీ యువజనసంఘ సభ్యులు,1987–88 బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.



## సరిత జన్మదిన సందర్భంగా హ్యాట్రిక్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సరితమ్మ

గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 06:
తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని సరిత తిరుపతయ్య సేవ ఎస్.ఆర్.టి.పి దళం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ సంవత్సరం కాంగ్రెస్ పార్టీ





సరిత క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సరిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హ్యాట్రిక్ రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలను ఆమెఅభినందించారు.మొత్తం 70 యూనిట్ల రక్తం సేకరణ చేయడం జరిగింది.అనంతరం సరితమ్మ మాట్లాడుతూ,రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని అన్నారు.ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రక్తదానం మహాదానం అని,మనం ఇచ్చే రక్తం అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి ప్రాణదానంగా మారుతుందని పేర్కొన్నారు.యువత స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎస్ సార్ టిపి దళం సభ్యులు జనరల్ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ జిల్లా,తాలూకా, మండల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో కంపుకొడుతున్న గ్రామ పల్లెలు బాసు హనుమంతు నాయుడు

గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 06: గట్టు మండల గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో గ్రామాల్లో పారిశుద్ధ్యం పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి,





మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు విమర్శించారు.కేటీ ఆర్ పిలుపు మేరకు గట్టు, రాయపురం గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి,గట్టులో భారీ ర్యాలీ నిర్వహించి పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడంతో చెత్త సేకరణ,డ్రైనేజీ శుభ్రత,వీధి దీపాల నిర్వహణ వంటి పనులునిలిచిపోయాయని ఆరోపించారు.పంచాయతీ కార్మికులకు వేతనాలు,పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.రేవంత్‌రెడ్డి పోవాలి.మళ్లీ కేసీఆర్ రావాలి"అంటూ నినాదాలు చేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,సర్పంచులు,కార్యకర్తలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇనగాల జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 58వ జన్మదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ రక్త కేంద్రంతో పాటు పరకాల, ఆత్మకూరు, ఊకల్‌లో రక్తదాన శిబిరాలను నిర్వహించారు.

హనుమకొండలోని రెడ్‌క్రాస్ సొసైటీ రక్త కేంద్రంలో నిర్వహించిన శిబిరాన్ని ఇనగాల అవంతి వెంకట్రామ్ రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్‌రావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ధ్రువపత్రాలను అందజేశారు. అలాగే ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాతలకు టీ-షర్టులను పంపిణీ చేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదానానికి సహకరించిన దాతలను నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బందితో పాటు యువ వైద్యులు డా. లక్ష్మీ స్వరన్, డా. ఐశ్వర్య, డా. జార్జిన్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

- చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురహాన్ పల్లి గ్రామం నాను తండ గ్రామానికి చెందిన బానోత్ శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడి హన్మకొండ రోహిణి హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాస్పిటల్ లో ఆదివారం పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ తరపున 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, చందు రాము, సర్పంచ్ ఇస్లావత్ సంతోష్, కోల సంపత్, బొమ్మేనేని సురేందర్ రెడ్డి, సింగారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకంటి రమేష్ వర్మ దంపతులకు సన్మానం



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజాజ్యోతి):**
మంత్రి సీతక్క ఆదేశాలమేరకు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లాలో బొమ్మ కంటి రమేష్ వర్మ చేస్తున్న సేవలను పార్టీ గుర్తించి కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధికార ప్రతినిధిగా నియమించింది. ఆదివారం హెర్మాన్ లైఫ్ చర్చి ఏసు క్రీస్తు ప్రార్థన మందిరంలో పాస్టర్ హైజాక్ కుమార్ పాస్టర్ అక్క,క్రైస్తవ కుటుంబ సభ్యులందరూ కలిసి బొమ్మకంటి రమేష్ వర్మ దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బొమ్మకంటి రమేష్ వర్మ దంపతులను సన్మానించిన వారందరికీ అభివందనలు ధన్యవాదాలు తెలియజేశారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన అమెరికా దేశస్తుడు జాన్ చెర్మక్





**వెంకటాపూర్ సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలోని యూనెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంను ఆదివారం అమెరికా దేశస్తుడు జాన్ చెర్మక్ సందర్శించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళా ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వారికి వివరించారు. వారి వెంట ఆలయ ఈఓ ఇమ్మడి భాస్కర్ టూరిస్ట్ పోలిసులు దేవాదాయ, పురావస్తు,టూరిజంశాఖల సిబ్బంది ఉన్నారు.

## పల్లెల విధ్వంసం పడకేసిన పారిశుద్ధ్యనికి నిరసనగా బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ వద్ద నిరసన



**రాయపర్తి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో జరుగుతున్న జాప్యానికి నిరసనగా సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోరాట కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అది వారం రాయపర్తి మండల కేంద్రంలో పల్లెల విధ్వంసం, పడకేసిన పారిశుధ్యనికి నిరసనగా ఆదివారం బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నిరసనకార్యక్రమం చేపట్టిన గ్రామ పార్టీ ముఖ్య నాయకులు.

# మారుమూల గ్రామం నుంచి సినిమా రంగంలోకి..

- ఉన్నత చదువులు పూర్తి చేసి సినీ రంగంలోకి అడుగులు..
- విలన్ పాత్రల్లో రాణిస్తున్న ధన్వాడ యువకుడు



**కాటారం, సెప్టెంబర్ 06, ప్రజాజ్యోతి :** మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ నిరుపేద కుటుంబ యువకుడు తన ప్రతిభను నమ్ముకుని సినిమా రంగంలోకి అడుగుపెట్టి నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు కృషి చేస్తున్నాడు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన నారా కిరణ్ కుమార్ ఉన్నత చదువులు పూర్తి చేసి, చిన్ననాటి నుంచి ఉన్న నటనపై ఆసక్తిని వృత్తిగా మలుచుకుని సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టాడు. ప్రస్తుతం సినిమాల్లో విలన్ పాత్రల్లో నటిస్తూ తన నటనా ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నాడు.

**నిరుపేద కుటుంబం నుంచి వెండితెర వైపు.. :** నారా కిరణ్‌ది సాధారణ నిరుపేద కుటుంబం. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తనలోని ప్రతిభపై నమ్మకం కోల్పోలేదు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన కిరణ్‌కు చిన్ననాటి నుంచే సినిమాలు, నటనపై ఆసక్తి ఉండేది. తెరపై నటీనటులను చూస్తూ తాను కూడా ఒకరోజు సినిమాల్లో నటించాలనే ఆశయాన్ని పెంచుకున్నాడు. ఆర్థిక పరిస్థితులు, సినీ నేపథ్యం లేకపోవడం వంటి సవాళ్లు ఎదురైనా తన లక్ష్యాన్ని మాత్రం వదులుకోలేదు. ఉన్నత చదువులు పూర్తి చేసిన అనంతరం తనకున్న ఆసక్తిని కేవలం అభిరుచిగా కాకుండా కెరీర్‌గా మలుచుకోవాలని నిర్ణయించుకున్నాడు. కుటుంబ పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా స్వయం కృషితో సినీ అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించాడు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ సినిమా రంగంలో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు.

**అవకాశాల కోసం ఎన్నో ప్రయత్నాలు.. :**
సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టడం, ముఖ్యంగా ఎలాంటి సినీ నేపథ్యం లేని గ్రామీణ యువకుడికి అవకాశాలు దక్కించుకో వడం అంత సులభం కాదు. అయినప్పటికీ కిరణ్ కుమార్ వెనకడుగు వేయలేదు.

తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నటనలో మెళకువలు నేర్చుకుంటూ ముందుకు సాగాడు. నటనలో తనదైన శైలిని అభివృద్ధి చేసుకునేందుకు నిరంతరం కృషి చేశాడు. ముఖ్యంగా ప్రతినాయక పాత్రలకు అవసరమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ వంటి అంశాలపై దృష్టి సారిస్తూ తనను తాను మెరుగుపరు చుకుంటున్నాడు. ఈ క్రమంలో సినిమాల్లో విలన్ పాత్రలు చేసే అవకాశాలను అందిపుచ్చుకుంటూ నటుడిగా గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నాడు.

**విలన్ పాత్రల్లో ప్రత్యేక ముద్ర.. :** ప్రస్తుతం నారా కిరణ్ కుమార్ విలన్ యాక్టర్‌గా పలు సినిమాల్లో నటిస్తూ తన నటనా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు. ప్రతినాయక పాత్రల్లో తనదైన శైలిని ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకునేలా నటించేందుకు కృషి చేస్తున్నాడు. చిన్న పాత్ర అయినా, కీలక పాత్ర అయినా తనకు వచ్చిన అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడు. సినీ పరిశ్రమలో ఒక్క అవకాశం కోసం ఎంతో మంది ప్రయత్నాలు చేస్తున్న సమయంలో గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన కిరణ్‌కు లభిస్తున్న అవకాశాలు అతని పట్టుదలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం విలన్ పాత్రలతో ప్రారంభమైన తన ప్రయాణాన్ని భవిష్యత్‌లో విభిన్న పాత్రలకు విస్తరించాలనే ఆలోచనతో ఉన్నాడు.

**కష్టాలే స్ఫూర్తిగా.. :** ఆర్థిక ఇబ్బందులు తన లక్ష్యానికి అడ్డంకిగా మారకుండా కిరణ్ ముందుకు సాగుతున్నాడు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చినప్పటికీ పెద్ద కలలు కనడంలో వెనుకాడలేదు. సినీ రంగంలో స్థిరపడాలంటే కేవలం అవకాశం రావడం మాత్రమే కాకుండా ప్రతి రోజూ తన ప్రతిభను నిరూపించుకోవాల్సి ఉంటుందని భావిస్తూ కష్టపడుతున్నాడు. సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించడంతో పాటు మంచి నటుడిగా ఎదగాలన్నదే తన లక్ష్యమని కిరణ్ చెబుతున్నాడు. భవిష్యత్‌లో మరిన్ని మంచి అవకాశాలు అందుకుని విభిన్న పాత్రల్లో నటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాడు.

**యువతకు స్ఫూర్తిగా.. :** ధన్వాడ వంటి మారుమూల గ్రామం నుంచి సినీ పరిశ్రమ వరకు కిరణ్ కొనసాగిస్తున్న ప్రయాణం స్థానిక యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ఆర్థిక పరిస్థితులు, గ్రామీణ నేపథ్యం తమ కలలకు అడ్డంకులు కావని కిరణ్ ప్రయాణం నిరూపిస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. కష్టపడితే ప్రతిభకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందనే నమ్మకంతో కిరణ్ ముందుకు సాగుతున్నాడు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ఓ గ్రామీణ యువకుడు తనలోని ప్రతిభను నమ్ముకుని వెండితెర వైపు వేసిన అడుగులు మరింత విజయవంతం కావాలని ధన్వాడ గ్రామస్థులు, యువత ఆకాంక్షిస్తున్నారు. భవిష్యత్‌లో కిరణ్ మరిన్ని అవకాశాలు అందుకుని నటుడిగా ఉన్నత స్థాయికి ఎదిగి ధన్వాడ గ్రామంతో పాటు కాటారం మండలానికి, భూపాలపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నారు.

# హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

### భైరనపల్లిలో భారాస ఆధ్వర్యంలో 'బాకీ కార్డుల' పంపిణీ



**హసన్‌పర్తి, సెప్టెంబరు 6 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని భారాస నాయకులు ఆరోపించారు. భైరనపల్లి గ్రామంలో ఆదివారం భారాస ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ తీరును ప్రజలకు వివరించి, హామీల అమలుపై నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని నాయకులు విమర్శించారు. ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ వాటిని ప్రభుత్వం నెరవేర్చాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తూ 'బాకీ కార్డులను' ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారాస హసన్‌పర్తి మండల అధ్యక్షుడు డా. బండి రజనీకుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేసేందుకే బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామస్థులకు ప్రభుత్వం అమలు చేయాల్సిన హామీలు, వాటి ప్రస్తుత పరిస్థితిని నాయకులు వివరించారు. హామీల అమలుపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి పెంచేందుకు భారాస ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో భారాస గ్రామ పార్టీ అధ్యక్షుడు బైరి మధుకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ జట్టి కుమార్‌స్వామి, సీనియర్ నాయకులు గోగుల శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, ఎల్లయ్య, పిడుగు రాజేందర్, స్వామి, రాజిరెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా సాధనతో ఆరోగ్యకరమైన జీవనం


- విద్యార్థులు చిన్ననాటి నుంచే యోగాను అలవర్చుకోవాలి
- కాటారం డీఎస్పీ సూర్యనారాయణ





**కాటారం, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి:** యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని కాటారం డీఎస్పీ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో జిల్లా యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జనగామ కరుణాకర్‌రావు, జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగాసన పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ వయస్సు కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బంగారు, రజత, కాంస్య పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మనస్సును ప్రశాంతంగా ఉంచడంతో పాటు ఒత్తిడిని తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, యోగాపై కూడా ఆసక్తి పెంచుకోవాలన్నారు. జిల్లాస్థాయిలో ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో యోగా పట్ల మరింత ఆసక్తి, పోటీతత్వం పెరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లాస్థాయి యోగాసన పోటీలను సర్పంచ్ పంతకాని సడవలి, ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, సీడీపీవో రాధిక, ఎస్సై శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో యోగా అసోసియేషన్ సెక్రెటరీ ఆత్మకూరి కుమార్ యాదవ్, జనరల్ సెక్రెటరీ బుడిమే కుమార్, యోగా గురూజీలు వావిళ్ల కిష్టయ్య, వావిళ్ల మహేందర్, ఎడ్ల మధు, ఎడ్ల రాము, గౌరోజు సదానందం, కుమార్ యాదవ్, శ్రీనివాస్, వనిత, గోపాల్, మీనా, శ్రీలత రెడ్డి, డాక్టర్ రఫీ, రాజబాపు, నాగరాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామం చక్రు తండాలో గ్రామంలో గుగులోత్ విజయ భోజ్య నాయక్ కుమారుడు శ్రీ రామ్ - కావేరి వివాహ రిసెప్షన్ వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాల్గొని ఫౌండేషన్ తరపున పెళ్లి వస్త్రాలు అందచేశిన, నూతన వధువరులను ఆశీర్వదించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుబిపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ స్థానికనాయకులు గుగులోత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల ప్రిన్సిపాల్, సిబ్బందికి ఘన సత్కారం

కాటారం, సెప్టెంబర్ 06, ప్రజా జ్యోతి: మార్చి 2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల కేంద్రానికి చెందిన గిరిజన గురుకుల బాలుర కళాశాలకు చెందిన 66 మంది విద్యార్థులకు గాను 66 మంది ఉత్తీర్ణత సాధించి 100 శాతం ఫలితాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, ములుగు, జయశంకర్ జిల్లాల ప్రాంతీయ సమన్వయాధికారి పద్మినీ ఆధ్వర్యంలో శనివారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో భాగంగా కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాలకు చెందిన ప్రిన్సిపాల్ సోమాజి, ఉపాధ్యాయ సిబ్బందిని శాలువాలు కప్పి, ప్రశంసా పత్రాలతో అభినందించారు. విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులను వారు అభినందించారు.



## సీఐ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానించిన సర్పంచ్ సనత్ పటేల్..



**పరకాల సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి :** పరకాల పోలీస్ స్టేషన్‌లో నూతన సీఐగా ప్రవీణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదివారం పరకాల మండలం అలియాబాద్ గ్రామ సర్పంచ్ శాతరాసి సనత్‌కుమార్ పటేల్ మర్యాదపూర్వకంగా సీఐని కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల సహకారం అవసరమని సర్పంచ్ సనత్‌కుమార్ పటేల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రావు, గ్రామ యూత్ అధ్యక్షుడు అంబరగొండ రాజేష్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ బలోపేతానికి కృషి చేయాలి..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి :** టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ఏఐసీసీ ఎస్సీ సెల్ జాతీయ కమిటీ ఇన్‌చార్జి కొప్పుల రాజు, ఏఐసీసీ జాతీయ కో-ఆర్డినేటర్లు సిద్ధార్థ్ హత్తింబర్, మల్లికార్జున్, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డా. మడికొండ శ్రీను వారిని ఘనంగా సన్మానించారు. ఎస్సీ సెల్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, దళితుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్లు బందెల రాజభద్రయ్య, అర్షం అశోక్, గోవిందు శ్వేత, చేపూరి చిరంజీవి, ప్రధాన కార్యదర్శులు దళిత రత్న దబ్బేట రమేష్, చేపూరి వినోద్, కార్యదర్శి పుల్యాల గాంధీ, వరంగల్ జిల్లా చైర్మన్ సిలువేరు శ్రీనివాస్, హనుమకొండ జిల్లా చైర్మన్ ఆరూరి సాంబయ్యతో పాటు రాష్ట్ర కమిటీ నాయకులు కొరివి అరుణ్, చంద్రశేఖర్, పరశురాం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.


## సేవా కార్యక్రమాలతో ఇనగాల జన్మదిన వేడుకలు..



**పరకాల, సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి :** హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. పరకాల పట్టణంలోని స్వర్ణ ఫంక్షన్ హాల్‌లో పరకాల పట్టణ, పరకాల మండల, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని ఇనగాల చారిటబుల్ ట్రస్ట్, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలను ఈ సందర్భంగా నిర్వాహకులు అభినందించారు. ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాతలకు టీ-షర్టులను పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు

## కొండెక్కితే.. కొంగుబంగారం!

### నేడే రత్నగిరి లక్ష్మీ నరసింహస్వామి జాతర





**భీమదేవరపల్లి సెప్టెంబర్ 06 ప్రజా జ్యోతి :**
మండలంలోని రత్నగిరి గ్రామంలో ఎత్తైన గుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతోంది. కోరిన కోర్కెలు తీరుతాయనే విశ్వాసంతో వయోభేదం లేకుండా భక్తులు గుట్టపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తారు. చుట్టూ పచ్చని పొలాలు, దట్టమైన చెట్లు, ప్రకృతి రమణీయ దృశ్యాల నడుమ కొలువైన ఈ క్షేత్రం ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదాన్ని పంచుతోంది. శ్రావణ మాసంలో ఎగువ, దిగువ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతుండగా, చివరి సోమవారం నిర్వహించే వార్షిక జాతరకు విశేష ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో రేపు లక్ష్మీనరసింహస్వామి వార్షిక జాతరను ఘనంగా నిర్వహించనున్నారు. పరిసర ప్రాంతాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉంది. జాతర సందర్భంగా ఆలయ పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్షేత్ర పరిధిలో మద్యం, మాంసాహారాన్ని నిషేధించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా కొనసాగుతోంది. మద్యం సేవించి లేదా మాంసాహారం భుజించి గుట్టపైకి వస్తే తేనెటీగలు దాడి చేస్తాయన్న నమ్మకం భక్తుల్లో బలంగా ఉంది. దీంతో క్షేత్ర సంప్రదాయాలను పాటిస్తూ భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు.

# పల్లెల విధ్వంసం – పడకేసిన పారిశుధ్యం!

కాంగ్రెస్ 1000 రోజుల పాలన అంతా మోసమే.. ముఖ్యమంత్రి తీరు మారకపోతే అడుగడుగునా అడ్డుకుంటాం!

(ప్రజా జ్యోతి)న్యూస్ సెప్టెంబర్ 6 2026
అనంతగిరి మండలం త్రిపురవరం అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామంలో "పల్లెల విధ్వంసం – పడకేసిన పారిశుధ్యం" అనే



అంశంపై గ్రామస్థాయిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై, ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో ఏదో ఉద్ధరిస్తామని చెప్పి మాయమాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారు. తన కుర్చీ కాపాడుకోవడానికి ఢిల్లీ పెద్దలకు మూటలు పంపుతున్నారే తప్ప, ప్రజల బాగోగులు పట్టించుకోవడం లేదనీ కేసీఆర్ ఇచ్చిన రూ.2,000 పెన్షన్ ను రూ.4,000 చేస్తామని, రైతులకు, కౌలు రైతులకు మూడు పంటలకు రూ.15,000 ఇస్తామని, ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి నేడు ఆ మాటలను అటకెక్కించారు.కేసీఆర్ ప్రభుత్వంలో 'పల్లె ప్రగతి'తో పల్లెలు ఎంతో పరిశుభ్రంగా మారాయి. మురికి కాలువల శుభ్రత, దోమల నివారణ మందుల పిచికారీ క్రమం తప్పకుండా జరిగేది. కానీ నేడు పారిశుధ్యం పూర్తిగా పడకేసి, గ్రామాలు మురికి కూపాలుగా, రోగాల నిలయాలుగా మారాయనీ కేసీఆర్ కొత్తగా ఏర్పాటు చేసిన 12,750 గ్రామ పంచాయతీల్లో పల్లెలను శుభ్రం చేస్తున్న పారిశుధ్య సిబ్బందికి నేడు కనీసం జీతాలు కూడా ఇవ్వలేని దద్దమ్మ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందనీ, గ్రామాల్లో ప్రజలు చనిపోతే దహన సంస్కారాలకు ఇబ్బంది పడకూడదని కేసీఆర్ ప్రతి ఊరిలో వైకుంఠ ధామాలు నిర్మిస్తే, వాటిని రేవంత్ రెడ్డి చులకన చేస్తూ మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు.
రాష్ట్రంలో కరెంటు లేదు, నీళ్లు లేవు, సరైన వైద్య సదుపాయాలు లేవు. ఇక గురుకులాల్లో చదువుకునే పేద విద్యార్థులకు కనీసం నాణ్యమైన భోజనం పెట్టలేక, పురుగుల అన్నం పెడుతూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనీ మండిపడ్డారు. పరిపాలన un చేతకాక, తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి రేవంత్ రెడ్డి అవాకులు చవాకులు పేలుతున్నారు. రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ గారిని పట్టుకొని ఒక సైకోలా ఆయన వాడుతున్న భాషను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారు. ఆడా, మగా, పెద్దలు అనే విచక్షణ లేకుండా ముఖ్యమంత్రి మాట్లాడుతున్న తీరు దుర్మార్గం."రేవంత్ రెడ్డికి ఏమాత్రం మానవత్వం ఉన్నా, నోరు అదుపులో పెట్టుకుని పరిపాలనపై దృష్టి సారించాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించి, పల్లెల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. లేనిపక్షంలో, బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదు. ప్రభుత్వ దౌర్జన్యాలను ప్రతిఘటిస్తాం, అడుగడుగునా ఈ ప్రభుత్వాన్ని స్తంభింపజేస్తాం" అని శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ సెప్టెంబర్ 6: (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నకిరేకల్ మండలం మార్రూర్ గ్రామానికి చెందిన కొండేటి వెంకటమ్మ–రాములు దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, నకిరేకల్





ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని పేర్కొన్నారు.

## పల్లెల్లో ఘనంగా బోనాల సందడి

చింతపల్లి సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పల్లెలో ఆషాఢ,శ్రావణ మాసంలో గ్రామ దేవతలకు మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యం పెట్టి మొక్కులు చెల్లించుకుంటారు.డప్పు వాయిద్యాలు శివసత్తుల పునకాలు,పోతరాజుల నృత్యాలతో గ్రామాల ప్రజలు బోనాల పండుగను



అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.ఇందులోనే భాగంగా చింతపల్లి మండలంలోని తక్కళ్ళపల్లి గ్రామంలో ఆదివారం ఘనంగా బోనాల పండుగ జరుపుకున్నారు.గ్రామంలో ముత్యాలమ్మ,ఎల్లమ్మ,కాటమయ్య,ఈదమ్ము ఇలా గ్రామంలో కొలువితీరిన గ్రామ దేవతలకు కులాలకు అతీతంగా బోనాలుమెత్తి ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.వర్షాలు సంవృధిగా కురావలని గ్రామలోనో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మేడపు అంజయ్య, మాజీ సర్పంచి అనిత నర్సింహ రెడ్డి ఉప సర్పంచి కన్నయ్య, నర్సింహ,రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా బాలకృష్ణ రెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

పాల్గొన్న జిట్టా సతీమణి జిట్టా సునీత రెడ్డి
మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి):
తెలంగాణ ఉద్యమనేత, స్వర్గీయ,జిట్టా బాలకృష్ణ రెడ్డి,రెండో వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణం లోని జిట్టా విగ్రహానికి వారి సతీమణి జిట్టా సునీత రెడ్డి తో కలిసి పూల





మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల,మాట్లాడుతు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఎటువంటి ఆశ లేకుండా తన సొంత డబ్బులతో రాష్ట్ర ప్రజానికాన్ని ఏకం చేసి చివరి శ్వాస వరకు తెలంగాణ కోసం పరితపించి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించి రాష్ట్ర సాధనలో భాగ స్వామ్యుడైన జిట్టా బాల కృష్ణరెడ్డి ఎటువంటి పదవులు అనుభ వించకుండ చిన్న వయసులోనే మృతి చెందడం చాలా బాధ కరమైన విషయమని అన్నారు.తెలంగాణ సమాజం జిట్టా ను తమ గుండెల్లో పెట్టుకున్నారని అంతటి మహోన్నత ఈరోజు మన మధ్య లేకపోవడం బి ఆర్ ఎస్ పార్టీ కి తీరని లోటు అని అన్నారు.జిట్టా ఆశయ సాధన కోసం మనమందరం నడుం బిగించి పని చేయాలనీ పిలుపునిచ్చారు అలాగే జిట్టా కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు నేను బి ఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిట్టా అభిమానులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

## ప్రగతి వికాస సభ వేలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్ సైనికులకు వందనాలు

నకిరేకల్ అభివృద్ధికి రూ.339 కోట్ల పనులు
మంజూరు చేసిన సీఎం నిర్ణయం పట్ల హర్షం : ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ ,సెప్టెంబర్ 6:( ప్రజాజ్యోతి ప్రతినిధి)
నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
నకిరేకల్ పట్టణంలో శనివారం ముఖ్యమంత్రి ఎనుముల



రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వికాస సభకు వేలాది మంది ప్రజలు తరలివచ్చి ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనకు మద్దతు తెలిపారని అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు ప్రధాన లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం రూ.339 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని వివరించారు.వాటిలో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ప్రారంభించగా, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.45.60 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు, రూ.17.50 కోట్లతో నకిరేకల్ పట్టణ రోడ్ల అభివృద్ధి, రూ.12 కోట్లతో నకిరేకల్, చిట్యాల మున్సిపల్ కార్యాలయాల నిర్మాణం, రూ.20 కోట్లతో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, రూ.9.85 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, రూ.1.10 కోట్లతో ఎక్సైజ్ కార్యాలయం, రూ.90 లక్షలతో వెటర్నరీ ఆసుపత్రీ నిర్మాణ పనులు ఉన్నాయని తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం రూ.127 కోట్ల చెక్కును అందజేసినట్లు పేర్కొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు హామీలు

ఆసిఫ్‌నగర్ కెనాల్ ద్వారా సుమారు 60 చెరువులు నింపేందుకు చర్యలుతీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు చెప్పారు. నకిరేకల్ నుంచి తిప్పర్తి వరకు, కట్టంగూర్ నుంచి నల్గొండ వరకు రహదారుల అభివృద్ధితో పాటు కట్టంగూర్ పట్టణంలో అండర్‌పాస్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నకిరేకల్ మినీ స్టేడియం అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. చెరువుగట్టు ఆలయ అభివృద్ధికి కూడా త్వరలో ప్రత్యేక చర్యలు చేపడతామని చెప్పారు. వెయ్యి రోజుల పాలనలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని, నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. సమావేశంలో నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సవాల్ కు ప్రతి సవాల్

కాంగ్రెస్ ఎమ్మెల్యే బాలు నాయక్ తక్షణమే రాజీనామా చేయాలి రోడ్ల ఆధారాలతో
బీఆర్ఎస్ సంచలన సవాల్
బినామీ ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం

పి.ఎ.పల్లి , సెప్టెంబర్ 06, ( ప్రజా జ్యోతి):
దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంగడిపేట చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు రోడ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్, ఇతర ఆధారాలను చూపిస్తూ సమాధానం ఇచ్చారు. పి.ఎ.పల్లి మండలంలో గత పదేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని ఎమ్మెల్యే బాలు నాయక్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హయాంలో పూర్తయిన పి.ఎ.పల్లి–మునవత్ తండా రోడ్డుకు రూ.1.90 కోట్లు, అంగడిపేట రోడ్డుకు రూ.1.90 కోట్లు, సూర్యపల్లి–గుడిపల్లి రోడ్డుకు రూ.2.72 కోట్లు, కేశవపల్లి–గుడిపల్లి సీసీ రోడ్డుకు రూ.1.60 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను వారు ప్రదర్శించారు. గుడిపల్లి హెడ్‌క్వార్టర్ రోడ్లకు సంబంధించిన ఆధారాలను కూడా చూపించారు. ఎమ్మెల్యే 100 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన రోడ్డు పనులు 1000 రోజులు అవుతున్నా పూర్తి కాలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రూ.8.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన మోసంగి–ముసలమ్మ చెట్టు రోడ్డు పనులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన 23 ఆయకట్టు రోడ్లు అప్పటి జెడ్పీటీసీ కీర్తిశేషులు తేరా గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక జీవోల ద్వారా తీసుకువచ్చిన నిధులతోనే పూర్తయ్యాయని, వాటి విషయంలో బాలు నాయక్‌కు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.అదేవిధంగా రవీంద్ర కుమార్ వంశపారంపర్య ఆస్తులపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కుటుంబీకుల పేరిట ఉన్నాయని వారు ఆరోపిస్తున్న కార్లు, లోయపల్లి ప్రాంతంలోని భూములు, కార్పొరేట్ ఆసుపత్రి పెట్టుబడులపై అంగడిపేట చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ అందుబాటులో లేదని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు అవుతున్నా పి.ఎ.పల్లి మండలానికి కొత్త నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ తీసుకురాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.



అంగన్‌వాడీ, రేషన్ డీలర్‌షిప్‌ల కేటాయింపుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలను కూడా వారు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రీ–ఫేజ్ విద్యుత్ సరఫరాలో కోతలను నిరసిస్తూ సెప్టెంబర్ 8న భారీ రస్తారోకో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
ఈ విలేకరుల సమావేశంలో సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, దూదిపాల అశ్విని–రాజేందర్ రెడ్డి రామాత్ కిషన్, రాయనబోయిన శ్రీను, దీపావత్ నరేందర, తోటకూరి పరమేష్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్,అర్వపల్లి నరసింహ, ఎర్ర యాదగిరి, రమావత్ శీను, కసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కత్తుల రమేష్, సైదులు, లోకేష్ నాయక్, నారాయణదాసు ఎంకన్న, రామస్వామి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

ముఖ్య అతిధిగా హాజరైన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి)
భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామంలో మాజీ,సింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరిసమ



క్షంలో పోచమ్మ ముత్యాలమ్మ తల్లుల,బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో మరియు పోచమ్మ ముత్యాలమ్మ గుడి,చుట్టా బండ్లు బోనాలు తిప్పి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజాలందరు గ్రామ దేవతల దివేనలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని బోనాల పండుగను ప్రశాంత వాతావరణం లో,ఆనందో త్సాహాలతో జరుపు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపిటిసిలు,మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న :దుండిగళ్ల అశోక్

కొండమల్లేపల్లి, సెప్టెంబర్06,(ప్రజాజ్యోతి):
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని కాన్వా శాంతివనం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన శ్రీక్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులుగా పనిచేస్తున్న వారి నుంచి మొత్తం 900 దరఖాస్తులను స్వీకరించారు. వీరిలో ప్రతిభ ఆధారంగా 232 మందిని రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక చేయగా, దుండిగళ్ల అశోక్ 79వ స్థానంలో నిలిచారు.ఆదివారం హైదరాబాద్‌లోని కాన్వా శాంతివనంలో నిర్వహించిన



కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా దుండిగళ్ల అశోక్ అవార్డును అందుకున్నారు. రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికై సత్కారం పొందినందుకు శ్రీక్రాంతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. అశోక్‌ను అభినందించారు.

## రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

నేరేడుచర్ల,సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):
రైతులకు ఎలాంటి విద్యుత్ కోతలు లేకుండా 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నేరేడుచర్ల మండల పరిధిలోని దిర్శించర్ల సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ సమరభేరి కార్యక్రమంలో భాగంగా మండల, పట్టణ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు మాట్లాడుతూ రైతులు సాగు పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,విద్యుత్ కోతల కారణంగా పంటలకు సకాలంలో నీరు అందక నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.రైతుల ప్రయోజనాల ను దృష్టిలో పెట్టుకుని కోతలు లేకుండా 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతా మని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్, 3వ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి,మాజీ ఎంపీపీ చెన్నబో యిన సైదులు,మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్,ఇంజ మూరి యశోద రాములు,మాజీ మండల పార్టీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్,సీనియర్ నాయకులు ఇనుపాల పిచ్చిరెడ్డి, గుర్రం మార్కండేయ,మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, చిట్యాల శ్రీనివాస్,దిర్శించర్ల బీఆర్ఎస్ నాయకులు పార్ధన బోయిన నాగరాజు,పత్తేపురం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గంగ తెప్ప మహోత్సవంలో పాల్గొన్న తొర్తి గంగపుత్ర సంఘం

ప్రజాజ్యోతి,ఏర్గట్ల, సెప్టెంబర్ 6: హుస్సేన్‌సాగర్ తీరంలో నిర్వహించిన గంగ తెప్ప మహోత్సవంలో ఏర్గట్ల మండలం తొర్తి గ్రామానికి చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు. గంగపుత్రుల సంప్రదాయాలు, సంస్కృతి, ఐక్యతను చాటేలా నిర్వహించిన ఈ మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి గంగపుత్ర సంఘాల సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొర్తి గంగపుత్ర సంఘం సభ్యులు ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొని గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం సభ్యులను ఉత్సవ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. గంగపుత్రుల సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని సంఘం అధ్యక్షుడు తొపారం రాజేశ్వర్, సభ్యుడు తొపారం



రాజేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తొర్తి గంగపుత్ర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

దోంగ్లి సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జుక్కల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా డోంగ్లి మండలంలోని మారేపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై నిరసన వ్యక్తం చేశారు. ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసి పల్లె ప్రకృతి వనాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో అభివృద్ధి పనులు



మందగించాయని, పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా మారాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త, సక్రమంగా నిర్వహణకు నోచుకోని పారిశుద్ధ్య వ్యవస్థ కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని, పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపరచాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జైపాల్ దేవీదాస్ యాదవరావు గంగారం మధుగొండ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె విధ్వంసం.. పడకేసిన పారిశుధ్యం

★ గ్రామాల్లో అధ్వానంగా పారిశుధ్యం ★ ప్రజా సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన

★ పల్లెల్లో మౌలిక వసతులపై ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం

డిచ్ పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 6 డిచ్ పల్లి మండలం ఘనపూర్ గ్రామంలో పల్లెల్లో పారిశుధ్యం పూర్తిగా పడకేసిందని, గ్రామాల్లో మౌలిక వసతులు దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. "పల్లె విధ్వంసం.. పడకేసిన పారిశుధ్యం" అనే నినాదంతో ప్రభుత్వ తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శక్కరి కొండా కృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడం వల్ల పారిశుధ్య సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని పేర్కొన్నారు.

**పల్లెలపై ప్రభుత్వం దృష్టి సారించాలి..**

గ్రామాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు



కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

**సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం..**

పల్లెల్లో నెలకొన్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. గ్రామాల అభివృద్ధి, పారిశుధ్యం మెరుగుపడే వరకు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు శక్కరకొండ కృష్ణ, సీనియర్ నాయకులు యేన్నోళ్ల రాజు, గంగి సాయిలు, మండల యూత్ కార్యదర్శి కూర్మెల్లి సురేష్, బొల్లారం శ్రీనివాస్, వార్డు సభ్యులు జూనైద్, మైలారం రవీందర్, కడుదురం శ్రీనివాస్, సమీర్, నదీమ్, నాగరాజు, బట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఫీజు బకాయిల విడుదల కోసం చలో ఇందిరా పార్క్ ధర్నా విజయవంతం చేయాలి

★ బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి

నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 5 (ప్రజా జ్యోతి ) : విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిర్వహించనున్న చలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి పిలుపునిచ్చారు. ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం ఎదురుచూస్తున్నారని, బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న మొత్తం ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీజేపీ ఎప్పటికీ పోరాటం చేస్తుందని, ప్రభుత్వం సమస్యను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని దినేష్ కులాచారి హెచ్చరించారు. ధర్నాకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగేనిజాంసాగర్ కింది భాగంలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు విడుదల చేయాలని బీజేపీ రైతుల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమస్యపై జిల్లా ఇంచార్జి కలెక్టర్‌ను కలిసి రైతుల సమస్యను వివరించడం జరిగిందన్నారు. అదే విదంగా మంత్రి ఉత్తమ్ కుమార్ కి కూడా లేఖ రాయడం జరిగిందన్నారు. బీజేపీ విజ్ఞప్తికి స్పందించి నీరు విడుదల చేసినందుకు జిల్లా ఇంచార్జి కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కొంత మంది ఒక్క లెటర్ రాయకున్నా మేము చేశామని గొప్పలు చేప్పుకుంటున్నారని అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం నిజాంసాగర్ కింది భాగానికి నీరు విడుదల చేసినందున రేపు చేపట్టాల్సిన నిరాహార దీక్షను వాయిదా వేసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తులో మళ్లీ రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదురైతే రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీజేవైఎం కో కోశాధికారి ఆమంద్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం చేపడుతున్న రేపటి చలో ఇందిరా పార్క్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్



బకాయిల విడుదల కోసం నిర్వహిస్తున్న ఈ పోరాటానికి జిల్లా నుంచి బీజేవైఎం నాయకులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల హక్కుల కోసం యువమోర్చా ముందుండి పోరాడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను విడుదల చేయాలని ఆమంద్ విజయ్ కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకార్ లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ,మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బిలోజి నాయక్, మోర్చా అధ్యక్షులు పురుషోత్తం, బీసీ మోర్చా అధ్యక్షులు బొబ్బిలి వేణు గోపాల్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కార్పొరేటర్లు బెల్లల్ శశాంక్, గిరిబాబు, అర్జున్ రెడ్డి, రాకేష్, రాజ్ గణేష్, ఆనంద్, ఆనంద్ రావు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

రాయికోడ్ సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలను కలిసి ప్రభుత్వం ఇచ్చిన హామీల





అమలుపై అవగాహన కల్పిస్తూ బాకీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికే బాకీ కార్డుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్, సర్పంచ్ రాధా తుకారం, ప్రధాన కార్యదర్శి శంకర్, సంగమేశ్వర్, రాజు, రాములు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట

బొమ్మరెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో గ్రంథాలయ అధ్యయన కేంద్రం ప్రారంభం

అందోల్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి): విద్యార్థుల్లో పుస్తక పఠనాన్ని పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసే లక్ష్యంతో చౌటకూర్ మండలం బొమ్మరెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో సర్వోదయ గ్రామ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయ అధ్యయన కేంద్రాన్ని ఆదాయపన్ను శాఖ కమిషనర్ ఐఆర్ఎస్ డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన







మాట్లాడుతూ గ్రంథాలయం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞాన కేంద్రం అన్నారు. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా చరిత్ర, విజ్ఞానం, సాధారణ జ్ఞానం, ప్రముఖుల జీవిత చరిత్రలు, పోటీ పరీక్షల పుస్తకాలను చదవాలని సూచించారు. నిరంతర అధ్యయనంతో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కామారెడ్డిగూడెంలోని భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని దర్శించుకున్న ఆయన పల్లె ప్రకృతివనాన్ని సందర్శించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్, వసతి గృహ అధికారి భవాని, రాములు, దేవిదాస్, ఆలూరి బ్రహ్మానందరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై బీఆర్ఎస్ నిరసన

★ జోగిపేటలో 'కాంగ్రెస్ బాకీ కార్డుల' పంపిణీ

అందోల్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి): ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జోగిపేటలో ఆదివారం 'కాంగ్రెస్ బాకీ కార్డుల'ను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలను కలిసి హామీల





అమలుపై అవగాహన కల్పించారు. మహిళలు, రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పట్లూరి శివశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, సార శ్రీధర్, బిర్ల శంకర్, ఇమ్రాన్ ఖాన్, శంకర్‌రావు, పల్లె వెంకటరమణ, ఎర్రగొల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అసమానతలను లేని సమాజాన్ని నిర్మిద్దాం: అబ్రహం మాదిగ

జహీరాబాద్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి న్యూస్ )పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఆదివారం జహీరాబాద్ నియోజక వర్గంలోని మండలాల ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం ఎన్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సమాజంలో ఎలాంటి వివక్షత లేకుండా అన్ని సామాజిక వర్గాల సమస్యల పరిష్కారానికి వ్యక్తులను ఉద్యమ శక్తులుగా మర్ చాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్, అనుబంధ విభాగాల పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం మొగుడంపల్లి అధ్యక్షులుగా నిర్మల్ మాదిగ, జహీరాబాద్ మండలం అధ్యక్షులుగా విజయ్ అమల్ మాదిగ, ఝరాసంగం మండల అధ్యక్షులుగా మైకల్ రాజు మాదిగ, కోహిర్ మండల అధ్యక్షులుగా దయానంద్ మాదిగలను నియమించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



సారథ్యంలో అన్ని విభాగాల సంస్థాగత నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో జైరాజ్ మాదిగ మాజీ ఉపాధ్యక్షులు, పద్మారావు మాదిగ మాజీ సహాయ కార్యదర్శి, సుదర్శన్, మధు, బన్నీ, కిరణ్ చింటూ, ఎరపుల తరుణ్ శరణప్ప, బి.సుమన్, సుకుమార్, దిలీప్, జీవన్, కిషోర్, భరత్, ప్రకాష్, మనోజ్, నాని, నర్సిశీములు, రవికుమార్, సందీప్, చంటి, రఘు, రాజు, నరేష్.అఖిల్, ప్రసన్న, వినయ్, పాల్, సునీల్, నోహ, సంగన్న, లడ్డు, సందీప్, శాంత్ లు పాల్గొన్నారు.



### బడంపేట రాచన్న స్వామి ఆలయంలో

## డాక్టర్ సిద్ధం.ఉజ్వల్ రెడ్డి ప్రత్యేక పూజలు





జహీరాబాద్ సెప్టెంబర్ 06 ( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల పరిధిలోని ప్రసిద్ధ బడంపేట రాచన్న స్వామి ఆలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం. ఉ జ్వల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక అర్చనలు జరిపించి వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజక వర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యా లు, సుఖసంతోషా లతో వర్ధిల్లాలని, ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక అర్చనలు జరిపించి వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజక వర్గ ప్రజలందరూ ఆయురా రోగ్యా లు, సుఖసంతోషా లతో వర్ధిల్లాలని, ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంలింగా రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, కోహీర్ మున్సిపల్ చైర్మన్ అశోక్, కోహీర్ మరియు జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లన్న పాటిల్, నర్సింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హర్షద్, జహీరాబాద్, కోహీర్ మున్సిపల్ వైస్ చైర్మన్లు శిరీష సురేందర్ రెడ్డి, జావిద్, సర్పంచ్ దయానంద్ పాటిల్, కోహీర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముజఫర్, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, జావిద్, అరుణ్ కుమార్, జమిలోద్దిన్, అక్రమ్ లతో పాటు వివిధగ్రామాల సర్పంచ్‌లు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలంలో విషాదం.. విద్యుత్ షాక్‌తో రైతు మృతి




వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 06: వెల్దుర్తి మండలం షెరిల్లా గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. వ్యవసాయ పొలంలో గడ్డి కోస్తున్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామానికి చెందిన మిర్జాపల్లి రఘుపతి (29) మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఆదివారం ఉదయం గడ్డి కోసే యంత్రంతో గ్రామానికి చెందిన బండ మల్లేష్ వ్యవసాయ పొలానికి వెళ్లిన రఘుపతి, మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో గడ్డి కోస్తుండగా సమీపంలోని స్టార్టర్ బాక్స్‌కు సంబంధించిన విద్యుత్ వైర్లు తగిలాయి. దీంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురైన రఘుపతి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై సమాచారం అందుకున్న ఎస్ఐ కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్నేహితుడు దూరమైనా
## ఆ కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు



చేర్యాల సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి): చిన్ననాటి స్నేహితుడు మృతిచెందడంతో అతని కుటుంబానికి అండగా నిలిచారు 2000-01 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు. చేర్యాల మండల కేంద్రంలోని పెద్దమ్మగడ్డకు చెందిన నీరటి తిరుపతి ఇటీవల మృతిచెందారు. దీంతో వివిధ ప్రాంతాల్లో చదువుకున్న ఆయన చిన్ననాటి స్నేహితులంతా ఏకమై తమ వంతు సహాయాన్ని అందించారు. తిరుపతి ఏకైక కుమార్తె అక్షర వాహిని పేరున రూ.52,300లను సుకన్య సమృద్ధి యోజన పథకంలో జమ చేసి, సంబంధిత పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు. చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచిన స్నేహితుల సేవను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిల్లి రాజు, వేణుగోపాల్, ముంతాజ్ అహ్మద్, గోన వెంకట్, శ్రీమాన్, కిషన్, భాస్కర్, శ్రీధర్, నవీన్, మహిమూద్, నగేష్, రామాంజనేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్ మోడల్ స్కూల్
## తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు




గజ్వేల్ సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి): విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న దౌల్తాబాద్ మోడల్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్‌కు రాష్ట్ర స్థాయి 'శిక్షారత్న అవార్డు--2026' లభించింది. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సూపర్ ఏఐ ఫౌండేషన్, స్టడీ 9 మీడియా, హరి యూనివర్సిటీ, ఆదాబ్ హైదరాబాద్, ఇండియన్ మీడియా, డిజిటల్ కనెక్ట్, సాక్షి ఎడ్యుకేషన్ తదితర సంస్థల సౌజన్యంతో ఈ అవార్డును ప్రదానం చేశారు. విద్యార్థుల్లో భాషాభివృద్ధి, సాహిత్యాభిరుచి, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు పద్య పఠనం, కథా రచన, బుర్రకథ, గేయ కళారూపాలపై ఆసక్తిని పెంచేందుకు నరేందర్ చేస్తున్న కృషిని గుర్తించి రాష్ట్ర స్థాయిలో ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అంతేకాకుండా తన ముగ్గురు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తూ ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని చాటుతున్న ఆయన సేవలను నిర్వాహకులు ప్రశంసించారు. కార్యక్రమానికి తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అవార్డు అందుకున్న సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, ఈ గుర్తింపు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, తనపై మరింత బాధ్యత పెంచిందని తెలిపారు. కార్యక్రమంలో పలువురు యూనివర్సిటీ చాన్స్‌లర్లు, వైస్‌చాన్స్‌లర్లు, వైద్యులు, ఫౌండర్లు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

- దుద్దెడలో అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు వినతిపత్రం



కొండపాక సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి): -కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దుద్దెడ గ్రామంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలతో పాటు ఆరు గ్యారంటీల బాకీ కార్డులను సమర్పించారు. బీఆర్ఎస్ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రజలకు గ్యారంటీల బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దఅంకుల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ పల్లె జానకి యాదగిరి, గోనె శ్రీనివాస్ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో రాత్రివేళ రోడ్లపై ఖాకీ పహారా

- అనుమానితులపై ప్రత్యేక దృష్టి..నేరాలకు చెక్ పెట్టే దిశగా అడుగులు
- తూప్రాన్ సీఐ వెంకటరాజా గౌడ్




తూప్రాన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 06: తూప్రాన్ పట్టణంలో నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇటీవల చోటుచేసుకున్న దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు ఫుల్‌స్టాప్ పెట్టడంతో పాటు రాత్రివేళల్లో ప్రజలకు మరింత భద్రత కల్పించేలా పోలీసులు ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టారు. తూప్రాన్ సీఐ వెంకటరాజా గౌడ్ ఆదేశాల మేరకు ఎస్ఐలు గంగరాజు, జ్యోతి పోలీసు బృందాలతో కలిసి శనివారం అర్ధరాత్రి నుంచి పట్టణంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, కాలనీలు, శివారు ప్రాంతాలతో పాటు అనుమానాస్పదంగా ఉండే ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. నర్సాపూర్ రోడ్‌తో పాటు పట్టణంలోకి వచ్చే, బయటకు వెళ్లే వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వివరాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా గుర్తించిన 6 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కూడా పోలీసులు కఠినంగా వ్యవహరించారు. తనిఖీల్లో పట్టుబడిన నలుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.

**ఫింగర్‌ప్రింట్లతో నేరస్తులపై నిఘా**

గతంలో జరిగిన దొంగతనాలు, ఇతర నేరాలకు సంబంధించిన కేసుల నేపథ్యంలో ఫింగర్‌ప్రింట్ నిపుణుల సహకారంతో 10 మంది అనుమానితులను పరిశీలించారు. వారి వివరాలతో పాటు ఫింగర్‌ప్రింట్లను సేకరించి సంబంధిత డేటాతో సరిపోల్చే ప్రక్రియ చేపట్టారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు, వాహనాల కదలికలపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. అవసరమైన ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను కూడా పెంచారు. ఈ సందర్భంగా సీఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ, తూప్రాన్ పరిధిలో నేరాలకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దొంగతనాల నివారణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం రాత్రివేళల్లో తనిఖీలు, పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. అనుమానాస్పద కదలికలపై పోలీసుల నిఘా కొనసాగుతుందని, నేరాలకు పాల్పడే వారిని సాంకేతిక పరిజ్ఞానం, ఫింగర్‌ప్రింట్ డేటా ఆధారంగా గుర్తించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని సూచించారు. తమ ఇళ్లతో పాటు వ్యాపార సముదాయాలు, గోదాముల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రాత్రివేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తూప్రాన్‌లో నేరాల నియంత్రణకు పోలీసుల నైట్ పెట్రోలింగ్.. దొంగల కదలికలపై డేగకన్ను.. ప్రజలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోంది. తనిఖీల్లో సీఐ, ఎస్ఐలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆటల పోటీలు









మెదక్ (ప్రజాజ్యోతి) ఈరోజు నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి కళాశాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ అజయ్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదవ సీనియర్ నేషనల్ అండ్ ఏడవ సీనియర్ మిక్స్డ్ నేషనల్ రాక్ బాల్ ఛాంపియన్షిప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి మరియు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.... ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రాక్ బాల్ ప్రెసిడెంట్ శివ కుమార్ , ఆల్ ఇండియా రాక్ బాల్ జనరల్ సెక్రెటరీ భూపేందర్ సాగువన్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ నర్సాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్తాం

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్





గజ్వేల్ సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని తెలుపుతూ అహ్మదిపూర్ గ్రామంలో గడపగడపకు బాకీ కార్డు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి బాకీ కార్డులను అందచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిన హామీలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో దాదాపు 420 హామీలను ఇచ్చి ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చి 33 నెలలు గడిచి పోతున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని, ఇచ్చిన హామీల మాట అటుంచగా కేసీఆర్ గారిచ్చిన సంక్షేమ పథకాలన్నింటినీ ఒక్కొకటిగా ఎత్తివేసే దిశగా వెళ్తూ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు.. 1000 రోజులు పూర్తయినా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఎన్ని అమలు చేశారో రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. గతంలో రైతులకు అండగా నిలిచిన రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలపై స్పష్టత లేకుండా చేసి రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నారని, రైతులకు ఇచ్చిన రుణమాఫీ, రైతుభరోసా, పంటలకు గిట్టుబాటు ధర, బోనస్ తదితర హామీల విషయంలో ప్రభుత్వం చెప్పిన మాటలకు, చేస్తున్న పనులకు పొంతన లేదన్నారు. రైతులకు అందించాల్సిన ఎరువులు, కరెంట్ కూడా ప్రభుత్వం అందించలేక పోతుందని, ఎన్నికల సమయంలో రైతును రాజును చేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వానికి ఇప్పుడు రైతుల కష్టాలేవి కనిపించడం లేదన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి కల్యాణలక్ష్మికి ఇచ్చే లక్ష రూపాయలనే ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో మహిళకు 82,500 రూపాయలు బాకీ పడ్డదని రేవంత్ రెడ్డి కి మహిళల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఆ 82,500 రూపాయలు ఇచ్చి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. మహిళలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను కూడా మోసం చేసిందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులను చేస్తామని చెప్పిన నాయకులు ఆ హామీని ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అలాగే కల్యాణ లక్ష్మి పథకానికి తులం బంగారం కలిపి ఇస్తామన్న హామీ ఏమైందని ఈ మూడు సంవత్సరాల కాలంలో పెళ్లిళ్లు చేసుకున్న ఆడపిల్లలు కల్యాణలక్ష్మి కోసం వేయి కళ్లతో ఎదిరిచూస్తున్నారని ప్రభుత్వం మాత్రం కోర్టును అడ్డంపెట్టుకుని ఆ పథకాన్నే ఎత్తివేసే కుట్ర చేస్తుందని అన్నారు. అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఒక్కొక్క హామీకి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుదేలయిందని, కాంగ్రెస్ పాలనలో రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు, పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రతి గ్రామంలో, ప్రతి గడపలో ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్, మాజీ సర్పంచ్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షులు నిజమోద్దీన్, ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆగయ్య, సంపత్ రెడ్డి, రామ గౌడ్, కుమార్ గౌడ్, మహిపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, సంపత్, ఎల్లం, కరుణాకర్, స్వామి, సత్యం, సింహం, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి స్మార్ట్ కార్డు!

**- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి**
**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**





**చేవెళ్ల సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి) :** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డులతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసర సరుకులు సులభంగా అందడంతో పాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా మరింత చేరువ కానున్నాయని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబాన్ని గుర్తించి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏ ఒక్క అర్హ కుటుంబం కూడా సంక్షేమ పథకాలకు దూరం కాకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేసి అర్హులందరికీ ప్రయోజనం చేకూర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి, పీసీసీ క్యాంపెయిన్ కమిటీ జాయింట్ సెక్రెటరీ సున్నపు వసంతం, వైస్ చైర్మన్ రాము గౌడ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, కో ఆప్షన్ సభ్యులు బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, చాన్ పాషా, ఫరిన్ ఖదీర్ పాషా, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, సర్పంచ్ బుచ్చిరెడ్డి, జుట్టు రామస్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మోహన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, ఉప సర్పంచ్ పాండు, మైనార్టీ నాయకుడు, అజీజ్, అబ్దుల్ గని, రవీందర్, కరికే మల్లేష్, వీరేందర్ రెడ్డి, శశికాంత్ గౌడ్, అధికారులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మదీనాగూడలో ప్రణామ్ హాస్పిటల్స్ ప్రారంభం

**- 100 పడకల ప్రత్యేక 'మదర్ & చైల్డ్' ఆసుపత్రి ప్రారంభం**





**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** మియాపూర్ మదీనా గూడలోని ప్రణామ్ హాస్పిటల్స్ నూతన భవనంలో మహిళలు, పిల్లల సంరక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 100 పడకల మదర్ & చైల్డ్ ఆసుపత్రిని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నూతన భవనాన్ని ప్రారంభించారు.? ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మీడియాతో మాట్లాడుతూ... డాక్టర్ మనీష్ బృందం అన్ని హంగులతో, 3 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు,100 పడకల సామర్థ్యంతో ఈ హాస్పిటల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణతో పాటు, ఆసుపత్రి ప్రాంగణాన్ని పూర్తి ఇన్ఫెక్షన్-ఫ్రీగా తీర్చిదిద్దడం ప్రశంసనీయమన్నారు.ప్రణామ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మనీష్ గౌర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రజ్ఞా శ్రీవాస్తవ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే తమ వద్ద 150 పడకల మల్టీ-స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉండగా, మహిళలు మరియు చిన్నారులకు మరింత ప్రత్యేకమైన, అత్యున్నత వైద్య సేవలందించేందుకే ఈ నూతన 100 పడకల భవనాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఇందులో అధునాతన ఆపరేషన్ థియేటర్లు, అత్యాధునిక ఐసీయూలు, ఎన్ఐసీయూ, పీఐసీయూ, మెటర్నల్ ఐసీయూలతో పాటు లగ్జరీ సూట్ రూమ్‌లను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దినట్లు తెలిపారు. సాధారణ ప్రజలకు అందుబాటు ధరల్లో ,సొంత కుటుంబ వైద్యుడిలా ప్రతి కుటుంబానికి ఆత్మీయ భరోసానిచ్చే వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్పొరేట్ భారం లేకుండా ఒక 'ఫ్యామిలీ హాస్పిటల్'గా రోగుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, భవిష్యత్తులో టైర్-2, టైర్-3 నగరాలకూ తమ నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ ప్రసాద్ మనోజ్ సిఓఓ గీతా భవాని ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధ్వజ సంభ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో కొమిరిశెట్టి సాయిబాబా




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** గోపనపల్లిలో శ్రీ అభయాంజ నేయ స్వామి, శ్రీ విజయ గణపతి స్వామి,ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి మండలం, నల్లగండ్ల డివిజన్ గోపన్ పల్లి, తాజ్ నగర్, ఎన్.టి.ఆర్ నగర్, సోఫియా కాలనీ నందు నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ, విజయ గణపతి స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవ పూజా కార్యక్రమములు అత్యంత వైభవంగా జరిగాయి.పవిత్రమైన శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని తేదీ 04-09-2026, 05-09-2026, 06-09-2026 (శుక్రవారం,శనివారం, ఆదివారం) మూడు రోజుల పాటు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముగింపు రోజైన నేడు అనగా 06-09-2026 ఆదివారం ఉదయం 7.30 గంటల నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభమై, ఉదయం 9.38 గంటలకు ప్రాణప్రతిష్ఠ ఘట్టం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది.అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ - 105 మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా హాజరై, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబా కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు,పెద్దలు, భక్తులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ,వెంకట్ రెడ్డి, నారాయణ,శ్రీనివాస్ రావు,మోహన్ నాయక్, శేఖర్, శంకరి రాజు ముదిరాజ్,భీమ్‌రాజ్, ఈ. నరసింహ, యాదయ్య,రమేష్, భద్రి, అశోక్, శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# వచ్చేది మా ప్రభుత్వమే మీ అవినీతిని వెలికి తీస్తాం...





**యాలాల్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి :** వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధించబోతుందని అప్పుడు కాంగ్రెస్ చేసిన అవినీతిని వెలికి తీస్తామని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.. ఆదివారం యాలల మండల పరిధిలోని పరిధిలోని లక్ష్మీనారాయణ పూర్ చౌరస్తాలో 1000 రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కానీ వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రతి గ్రామంలో ప్రజలు తమనుమోసం చేసిన విధానాన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు ప్రజలు గట్టి బుద్ధి చెప్తారని విమర్శించారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూర్ కి ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టడం లేదని పక్కనే ఉన్న కొడంగల్ లో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతున్నప్పటికీ తాండూర్ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తమకు సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కొడంగల్ కు పక్కనే ఉన్న తాండూర్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి అభివృద్ధి పనులు కోసం నిధులు కేటాయించకపోవడంపై తాండూర్ఎమ్మెల్యే ప్రశ్నించకపోవడం చూస్తుంటే ఆయన లోకల్ కాకపోవడమేనని అర్థమవుతుందన్నారు. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో తాండూర్ నుండి తాను పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన పై ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సిద్దిరాల శ్రీనివాస్, చెన్నారం మాజీ సర్పంచ్ శివకుమార, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, లక్ష్మీనారాయణపూర్ శేఖర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ వడ్డే రాములు, మాజీ వైస్ ఎంపీపీలు అనంతయ్య ముదిరాజ్, పసుల రమేష్, సంగం కుర్దు లాలు, యాదప్ప, ముకుందాపూర్ లక్ష్మణ్ నాయక్, దౌలాపూర్శ్రీనివాస్ యాదవ్, దత్తు పటేల్, కిరణ్ కుమార్, మెట్టి కృష్ణ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# దుస్థితిపై బీఆర్ఎస్ నిరసన ర్యాలీ






**పల్లెల - గ్రామాలు, పట్టణాల పరిస్థితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి విమర్శ**

**పరిగి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో దోమ మండలంలోని దిర్సంపల్లి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందని, అభివృద్ధి పనుల నిర్లక్ష్యానికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల పరిస్థితులను పూర్తిగా గాలికి వదిలేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా తెలంగాణను పచ్చదనంతో నింపగా, ప్రస్తుతం మొక్కలకు నీళ్లు పోసే పరిస్థితి కూడా లేదన్నారు. గ్రామ పంచాయతీల వద్ద ట్రాక్టర్లకు డీజిల్ లేకపోవడం, డ్రైవర్ల కొరత కారణంగా పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా దెబ్బతిన్నదని విమర్శించారు.

కేసీఆర్ పాలనలో ఇంటింటికీ తాగునీరు, 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించగా, ప్రస్తుతం ప్రజలు నీటి సమస్యలు, విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైకుంఠధామాలు, నర్సరీలు నిర్లక్ష్యానికి గురై చెత్తాచెదారంతో నిండిపోయాయని అన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకునే పనిలో ఉందని ఆరోపించిన ఆయన, రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో దోమ మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, పరిగి మాజీ ఎంపీపీ అరవింద్‌రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కో-ఆప్షన్ సభ్యులు మీర్ మహేమూద్ అలీ, నయీం, పరిగి మున్సిపల్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గద్దెనెక్కిన కాంగ్రెస్.. గాలికొదిలిన గ్యారెంటీలు






**- 420 హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్**
**- గ్యారెంటీలు అమలు చేసి ప్రజలను ఓట్లు అడగాలి**
**- నేను లోకల్ మీ అన్నను మీ తమ్ముణ్ణి బషీరాబాద్ బిడ్డను నన్ను ఆశీర్వదించండి**
**- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**

**బషీరాబాద్, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బషీరాబాద్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులకు రైతుబంధు సహకాలంలో అందించడం లేదు, రైతు బీమా ,తులం బంగారం, మహిళలకు స్కూటీ, ఫీజు రియంబర్స్మెంట్, ప్రతి మహిళకు 2500, ఎకరాకు రూ.15 వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల సాయం అందిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో ప్రజలను నిరాశకు గురిచేస్తున్నారని అన్నారు.

ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన తర్వాతే ప్రజలను ఓట్లు అడగాలని పైలెట్ రోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. 110 కోట్లు పెట్టి కోడంగల్ నియోజకవర్గానికి కాగ్న నది నుండి కొడంగల్ కు త్రాగునీరు తీసుకువెళ్తున్నారు. ముందుగా తాండూర్ ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసి తర్వాత ఎక్కడైనా తీసుకెళ్లదని అన్నారు. మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, కొడంగల్‌కు తీసుకువెళ్లారు.

ఇట్టి అంశంపై ఎమ్మెల్యే నిలదీయడం లేదు అని ఆరోపించారు. బషీరాబాద్ ఆసుపత్రి, జూనియర్ కాలేజ్, మంజూరు చేయించాను, ప్రతి గ్రామ పంచాయతీకి 50 లక్షల నిధులు ఇచ్చాం అని అన్నారు. తాండూర్ నియోజకవర్గాన్ని ఎన్నో నిధులు తెచ్చి అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి (రాజు పటేల్) పార్టీ సీనియర్ నాయకుడు విటల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు జయమ్మ, వివిధ గ్రామ సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్‌లో వీకెండ్-స్పెషల్ డ్రంక్

**- డ్రైవ్..329 మందిపై కేసులు**
**- సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మిన్ జి నరేందర్**




**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి అడ్మిన్, జి నరేందర్ తెలిపారు.ఈ డ్రైవ్‌లో భాగంగా 329 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.270 ద్విచక్ర వాహనదారులు,18 ఆటోలు,41 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి.

బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే ---184 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -98 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, -47 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు.వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు.

మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు.

ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (31.08.2026 శ్రీ 05.09.2026) లో 213 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.15 మందికి జరిమానా,జైలు శిక్ష, 01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,197 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# విలియ మూన్ పాఠశాల ప్రాంగణంలో పైలెట్ సందడి

**- స్థానికులతో కాసేపు మార్నింగ్ వాక్**
**- పలువురిని పలకరించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



**తాండూరు సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణంలోని విలియ మూన్ పాఠశాల ప్రాంగణంలో ఉదయం స్థానిక వాకర్స్‌తో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సందడి చేశారు. మార్నింగ్ వాక్ కోసం వచ్చిన ఉద్యోగులు,స్థానిక వ్యాపారులు, పలువురు యువకులతో కలిసి తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వాకర్స్‌తో కలిసి ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగ అందరితో వాకింగ్ చేస్తూ మధ్య మధ్యలో వాకర్స్‌ను పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆత్మీయంగా ముచ్చటించారు.

ఏవిధమైన హంగూ ఆర్భాటాలు లేకుండా వాకర్స్‌లో ఒకరిగా కలిసిపోయారు. విశాలవంతమైన వాకర్స్ ప్రాంతం ఎంతో అవసరమని గుర్తు చేశారు. వాకింగ్ చేస్తున్న పలు వురు వాకర్స్ కూడా పైలెట్ రోహిత్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించి, మరోసారి తాండూరు ఎమ్మెల్యేగా సేవాలాందించాలని కలిసి నడుస్తూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, స్థానిక వాకర్స్ ఉన్నారు.

# కెసిఆర్ రాజీనామా చేయాలి

**వికారాబాద్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు సుభాష్ గౌడ్**



**మోమిన్ పేట్. సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి) :** మాజీ సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని వికారాబాద్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు సుభాష్ గౌడ్ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన మహా ధర్నా లో పాల్గొన్న మోమిన్ పేట్ మండల నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ను పరిపూర్ణం చేసుకున్నది అని అలాగే వెయ్యి రోజుల నుండి కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా జీతం తీసుకుంటూ నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదని విమర్శించారు.

# ఉప్పల్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**- మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో సంస్థాగత నిర్మాణానికి శ్రీకారం**
**- కొత్త మండల కమిటీని ప్రకటించిన నాయకత్వం**
**- కోరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో సమావేశం**



**ఉప్పల్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, మండల ఇంచార్జ్ కోరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఉప్పల్ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఇంచార్జులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, కేశపాగ రాంచందర్ మాదిగ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ మండలంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం ఉప్పల్ ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా మిద్దెపాక క్రాంతి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దాసరి యాదగిరి, ఉపాధ్యక్షులుగా చిలుకూరి శ్రీకాంత్, మోతే సురేష్ మాదిగ, కోరపాక యోగేష్ మాదిగ, జి. మహేష్ బాబులను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా తాళ్లపల్లి మహేష్, కందుల రాజు, చింత మధు తదితరులను ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.

# ముత్యాలమ్మ ఆలయంలో అన్నదానం

**- అమ్మవారి అనుగ్రహం కోసం భక్తుల ప్రత్యేక పూజలు**



**బోయినపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి) :** న్యూ బోయినపల్లిలోని కడక్‌పురాలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ.. శక్తి స్వరూపిణిగా కొలిచే ముత్యాలమ్మ అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని తెలిపారు.'సర్వమంగళ శుభకరి' అంటూ అమ్మవారిని స్మరించుకుంటూ ఒడి బియ్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కుమార్, విజయ్, ఉమామహేష్, నవీన్, మధుకర్, ఓం ప్రకాష్, అరుణ్ యాదవ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదిరాజ్‌ల వనభోజనాలు

★ పాల్గొన్న టీడీపీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 6.** మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుల పెద్దలు కొప్పెర జానకిరాములు, పోలెబోయిన ముత్తయ్యల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి టీడీపీ జిల్లా అడహక్ కమిటీ సభ్యులు, మాజీ ఇన్‌చార్జ్ కొండబాల కరుణాకర్ హాజరై ముదిరాజ్ సోదరులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుల సంఘ కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ముదిరాజ్ సమాజంలోని ఆర్థికంగా స్థోమత ఉన్నవారు పేదలకు సహాయసహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కర్ణాటి అశ్వనీకుమార్, మల్లీడి నాగేశ్వరరావు, ఆళ్ల నరసింహారావు, మల్లీడి బాబురావు, సంఘం నాయకులు తురక వెంకన్న, వారా నాగరాజు, లింగంపల్లి సురేష్, సైదులు, లింగంపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకంను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి:** ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని సుర్దేపల్లి పంచాయతీ సర్పంచ్ గరిడేపల్లి సుజాత సూచించారు. మండలం లోని సుర్దేపల్లి పంచాయతీ కార్యాలయం లో ఆదివారం 16 వ సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరమ్ గ్రామ సభ ను నిర్వహించారు. గ్రామంలో జరిగిన ఉపాధి పనులకు సంబంధించిన పనుల ను గ్రామ సభలో చదివి వినిపించారు. ప్రజలు పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ అమోదం తెలిపారు. పథకం ద్వారా జమాయిల్ మొక్కలు పెంపకం చేపట్టిన రైతులకు రూ.7,500 చొప్పున చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రభుత్వాలు చేపడుతున్న పలు పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి వెంటనే జాబ్ ్ర కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆర్. నాగేశ్వరరావు. ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, గ్రామ పెద్దలు గరిడేపల్లి రామారావు, తోళ్ల ఉపేందర్, దారమళ్ల పాపారావు, బండారుపల్లి వెంకటేశ్వరరావు, చ ట్టు వెంకటేశ్వర్లు, ఎర్రబోయిన కోటయ్య, షేక్ లాల్బాబా, షేక్ మున్నీవర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల నిరసనలు హాస్యస్పదం

★ కాంగ్రెస్ గురించే మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు

★ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు







**నేలకొండపల్లి,** కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న నిరసన లు హాస్యస్పదంగా ఉన్నాయని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం లోని రాయగూడెం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్టు నుంచి రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం ను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..పదేళ్లలో అభివృద్ధి చేయలేని బీఆర్ఎస్ నాయకులు రోడ్డెక్కి విమర్శలు చేయటం హాస్యస్పదంగా ఉందన్నారు. 1000 రోజుల పాలన లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడ అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో దోచుకుని అప్పులు కూడ అమలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో దోచుకుని అప్పులు పాలు చేస్తే... వాటికి వడ్డీలు చెల్లించుకుంటూ... అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ను చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి అభివృద్ధి పనులతో పాటు, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. పీఎస్ఆర్ ట్రస్టు ద్వారా అనేక మంది నిరుపేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిన వేణు, పార్టీ నాయకులు బోయిన నరసింహారావు, కోసూరి రాజబాబు, కోసూరు పానకాలు, బోయిన గురవయ్య, కోసూరి సత్యం, బోయిన హుస్సేన్, బోయిన కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, బోయిన బ్రహ్మం, ప్రేమ్కుమార్, కాళంగి రాజీవ్‌ంధీ తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన పల్లెలు..



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి:** మండలం లోని వివిధ గ్రామాలలో ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా బోనమెత్తారు. శ్రావణమాసం చివరి ఆదివారం కావటంతో ముత్యాలమ్మ పండుగ ను అత్యంత వైభవంగా నిర్వహించారు. డీజే పాటలతో, ఆటా, పాటలతో సందడి గా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి బోనమెత్తుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. మండలం లోని కోనాయిగూడెం, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, సుర్దేపల్లి తదితర గ్రామాలలో బోనాల సందడి కనిపించింది.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

★ జిల్లా కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం కలెక్టరేట్ సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి)** నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు, సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, ,ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# బీఆర్ఎస్ విమర్శలకు ప్రజలే సమాధానం చెబుతారు

★ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలే కాంగ్రెస్ పాలనకు నిదర్శనం ★ బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు విశ్వసించరు

★ మండల కాంగ్రెస్ నాయకుడు కట్యూరి శ్రీనివాస్ రెడ్డి



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి 6, న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి రాజకీయంగా ఎదుర్కోలేకనే బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకుడు కట్యూరి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు సంక్షేమ పథకాల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకెళ్లకుండా, లేనిపోని విమర్శలతో ప్రజలను అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేయడం బీఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. గత పాలనలో పరిష్కారం కాని అనేక సమస్యలపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి పెట్టి ప్రజలకు మేలు చేసే చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో లబ్ధి పొందుతున్న ప్రజలకు వాస్తవ పరిస్థితులు స్పష్టంగా తెలుసని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో ఎన్ని విమర్శలు, ఆరోపణలు చేసినా ప్రజలు వాటిని నమ్మే పరిస్థితి లేదని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను తిప్పికొట్టి రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# హామీలేమయ్యాయి.. బాకీ కార్డులతో బీఆర్ఎస్ నిరసన

★ ఎన్నికల హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది

★ హస్నాబాద్‌లో కొవ్వూరి సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వినూత్న కార్యక్రమం

★ ప్రజలకు 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ ★ ఇచ్చిన హామీలకు లెక్క చెప్పాలని డిమాండ్







**తిరుమలాయపాలెం ప్రజా జ్యోతి సెప్టెంబర్ 06:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ మండల నాయకులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఆదివారం హస్నాబాద్ గ్రామంలో బీఆర్ఎస్ మండల నాయకులు కొవ్వూరి సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ, ప్రజల వద్దకు వెళ్లి 'కాంగ్రెస్ బాకీ కార్డులు' అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలు పరిస్థితి ఏమిటంటూ సందీప్ రెడ్డి ప్రశ్నించారు. హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని విమర్శిస్తూ ప్రజల దృష్టిని సమస్యలపైకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు, రైతులు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చెప్పిన మాటలకు, ప్రస్తుతం జరుగుతున్న పాలనకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని సందీప్ రెడ్డి పేర్కొన్నారు. హస్నాబాద్ గ్రామంలో చేపట్టిన 'బాకీ కార్డుల' కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై ప్రజల్లో చర్చకు తీసుకురావడమే తమ ఉద్దేశమని. ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటపోతుల శ్రీనివాస్‌రావు, మాగి వెంకన్న, పల్లి గోపి, పల్లి వినోద్, కాప్మల్ల మహేంద్రనాథ్, పసలాది ఉపస్వామి, నూకల కృష్ణారెడ్డి, యాతాకుల నాగేశ్వరరావు, మాగి వెంకటేష్, పల్లి నవీన్, కోడి శివ, మాగి సతీష్, పల్లి అశోక్, మాగి నరేష్, పస్లాది నవీన్, మాగి లక్ష్మణ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మణుగూరులో ధర్నాలు,ర్యాలీల రాజకీయం

★ రోడ్లపై ఒకరిపై ఒకరు విమర్శలు.! ప్రజా సమస్యలు నట్టేట్లో..!

★ కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ ఆరోపణల పర్వం

★ సామాన్య ప్రజలకు, ఆసుపత్రికి వెళ్లేవారికి తప్పని కష్టాలు

★ ధర్నాలతో ఒరిగేదేమీ లేదు – పాలనపై దృష్టి పెట్టాలంటున్న రాజకీయ మేధావులు





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/మణుగూరు, సెప్టెంబర్ 06, ప్రజాజ్యోతి** భద్రాద్రి మణుగూరులో ప్రస్తుతం ధర్నాలు,ర్యాలీల రాజకీయం నడుస్తోంది.అభివృద్ధి, ప్రజా సమస్యలు పక్కన పెట్టి ఒకరిపై ఒకరు విమర్శ లు చేసుకుంటూ ధర్నాలు,ర్యాలీల రాజకీయం చేస్తున్నారనే విమర్శలే జోరుగా వినిపిస్తున్నాయి.అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రతిపక్ష బీఆర్ఎస్,బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ పరస్పరం ఆరోపణలు, విమర్శలు చేసుకుంటూ దాదాపు ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట ధర్నాలు,ర్యాలీలు నిర్వహిస్తున్నారు.అధికార, ప్రతిపక్ష పార్టీల హోరెత్తింపులతో మణుగూరులోని ప్రధాన రహదారులన్నీ నిత్యం ట్రాఫిక్ జామ్ తో స్తంభించిపోతున్నాయి.దీంతో ఆసుపత్రికి వెళ్లే రోగులు, అత్యవసర పనులపై వెళ్లే సామాన్య ప్రజలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అంతేగాక గంటల తరబడి రోడ్లపైనే నిలిచిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.అసలు ప్రజా సమస్యలైన రోడ్లు,తాగునీరు, సింగరేణి కార్మికుల సమస్యలు, నిరుద్యోగం,పేదల ఇండ్లు, జర్నలిస్ట్ ల సమస్యలు తదితర వంటి ఎన్నో అంశాలను పక్కన పెట్టి కేవలం రాజకీయ ఆధిపత్యం కోసమే ఈ ధర్నాలు చేస్తున్నారని ప్రజలు,మేధావులు చర్చించుకుంటున్నారు.ధర్నాలు, ర్యాలీల రాజకీయం వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదని, నాయకులు ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పరిపాలన చేయాలని రాజకీయ మేధావులు,ప్రజలు హితవు పలుకుతున్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు





**కొత్తగూడెం కలెక్టరేట్ ,సెప్టెంబర్ 6 ,(ప్రజా జ్యోతి)** పాల్వంచ మండల పరిధిలోని కెపి, జగన్నాథపురం గ్రామంలో కొలువు తీరిన పెద్దమ్మ తల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు, ఆదివారం సెలవు రోజు ,అదేవిధంగా శ్రావణమాసం ఆఖరి ఆదివారం కావడంతో ఉమ్మడి జిల్లాల నుండే కాకుండా, వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ తమ మొక్కుబడులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేశారు, దీంతో ఆలయం భక్తులతో కిటికీటలాడుతూ కనిపించింది, ఆలయ ప్రాంగణంలోని అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు, ఆలయానికి వచ్చిన కొంతమంది భక్తులు అన్నప్రాసనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడివియ్యం, చీరలు ,కనుములు తదితర ముక్కులను చెల్లించుకొని అమ్మవారి దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు, ఆలయానికి వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఆలయ ఈవో రజిని కుమారి ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలను పర్యవేక్షించారు, అదేవిధంగా ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పాల్వంచ రూరల్ పోలీసులు శాంతి భద్రతలను పరిరక్షించారు.

## వచ్చే ఏడాది జూన్‌బి జూలైలో జరిగే పుష్కరాలకు రాములోరి భక్తులకు సకల సౌకర్యాలు





**కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 6 ,(ప్రజా జ్యోతి)** వచ్చే ఏడాది 2027 జూన్ – జులై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భద్రాచలం వచ్చే భక్తుల కోసం డార్మెంటరీ హాల్ నిర్మాణాన్ని ఏర్పాటు చేస్తున్నామని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు.గోదావరి పుష్కరాల కోసం భద్రాద్రి జిల్లాలోని దక్షిణ అయోధ్యగా పేరు ప్రఖ్యాతలు గడిచిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంకు వచ్చే భక్తుల కోసం ఈ డార్మెటరీ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా భద్రాచలంలోని అమ్మ సత్రం ప్రాంతం వద్ద దేవాదాయ – ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రూ 1.50 కోట్ల వ్యయంతో "డార్మెంటరీ జి ప్లస్ వన్ భవన్ " నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించగా ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని మాట్లాడారు.గోదావరి పరివాహక ప్రాంతాలలో నిర్వహించే గోదావరి పుష్కరాలకు భక్తులు హాజరవుతారని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్నారని తెలిపారు. భక్తులకు కనీస వసతులను కల్పించే ఉద్దేశం లో భాగంగా వారి వసతి కొరకు దేవాదాయ శాఖ తరపున ఈ డార్మెటరీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పది రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశం ఈ పుష్కర పనులపై నిర్వహిస్తామని అధికారులు ఇది గమనించి పనిచేయాలని తెలిపారు. ఘాట్ నిర్మాణాలను ఇరిగేషన్ శాఖ అధికారులు, త్రాగునీటి సరఫరా ను ఆర్.డబ్ల్యూ.ఎస్ శాఖ అధికారులు, రోడ్డు పనులను ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్వహించి ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తుందని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రారంభించిన ఘాట్ నిర్మాణాలతో పాటు డార్మెంటరీ నిర్మాణాలను సకాలంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఏడు జిల్లాలో గోదావరి పుష్కర పనులు కొనసాగుతున్నాయని, ముఖ్యంగా భద్రాచలంలో జరుగుతున్న పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా సకాలంలో పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఈ.ఓ దామోదర్, సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత,వార్డు సభ్యులు రమణ,కారం దుర్గారావు,వాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదు

## ఆదిలాబాద్ ఎంపీ జీ నగేష్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి ) :
అధికారంలో వచ్చాక ఏదేదో చేస్తామని రైతులకు హామీ లు ఇచ్చిన అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీరా అధికా రంలోకి రాగానే రైతుల భూ ములు లాక్కోవడానికి ప్ర యత్నం చేస్తూ అనేక మోస పూరిత కార్యక్రమాలు చే స్తుందని ఆదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు జీ .నగేష్ అన్నారు. ఆదివారం





రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అసెం బ్లీలో ప్రతిపక్ష నేత మహేశ్వ ర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయ న పాల్గొని మాట్లాడారు. గ తంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాగే ప్రజలను మోసం చే స్తే వారికి శిక్ష పడ్డదని, ఇ ప్పుడు అదే గతి కాంగ్రెస్ కు పడుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు తె లంగాణ నుంచి బహిష్కర ణ చేయడం కచ్చితంగా జ రుగుతుందని అన్నారు. ఇ ప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 22ఎ పేరుతో రైతులను మో సం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఉప నేత మహేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు రా మచంద్ర రావు, బిజెపి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయ కులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ తుగ్లక్ పాలనలో చేసిందేమీ లేదు

## తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దిగిపోవాలని డిమాండ్ చేస్తున్నారు.

దేవరకొండ, సెప్టెంబర్ 06,( ప్రజా జ్యోతి) :
కేసీఆర్ ని రాజీనామా చేయాలని అడిగే ముందు.. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి 100 రోజుల్లో 6 గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పి.. 1000 రోజులైనా ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేదు. తెలంగాణ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దిగిపోవాలని డిమాండ్ చేస్తున్నారు.
తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశంలో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్ లో



జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ......1000 రోజుల పాలనలో ప్రజలకు చెప్పుకోవడానికి చేసిందేమీ లేకనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విమర్శలు చేస్తూ, రాజీనామా చేయాలని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రజలకు హామీ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా.. ఒక్క గ్యారెంటీని కూడా సంపూర్ణంగా, సక్రమంగా అమలు చేయలేకపోయారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ తీరుపై ఆగ్రహంతో ఉన్నారని రవీంద్ర కుమార్ అన్నారు. హామీలను అమలు చేయకుండా గత ప్రభుత్వంపై నిందలు వేయడం, ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం ద్వారా కాంగ్రెస్ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోలేదని అన్నారు.కేసీఆర్ ని రాజీనామా చేయాలని డిమాండ్ చేసే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని, ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.1000 రోజుల కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు తమ తీర్పును ఇప్పటికే ఇచ్చేశారని, హామీలను అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలి. అని డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు.

# అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలంటే దండోరా ఉద్యమం కొనసాగాలి :రాగల్ల ఉపేందర్ మాదిగ

హైదరాబాద్(ప్రజాజ్యోతి):
అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలంటే దండోరా ఉద్యమం కొనసాగాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. ఆదివారం కొత్తపేట కమ్యూనిటీ హాల్‌లో ఎమ్ఎస్పి





సీనియర్ నాయకులు బత్తిని సుధాకర్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పి అనుబంధ విభాగాల సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాల నూతన కమిటీల ఎన్నికల సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ప్రధాన ఆశయమని, అట్టడుగు వర్గాలకు న్యాయం లభించాలంటే దండోరా ఉద్యమం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎమ్ఎస్పి సీనియర్ నాయకులు బత్తిని సుధాకర్ మాదిగ అధ్యక్షతన పీడిత, అణగారిన వర్గాల గొంతుకగా ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతోందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ప్రారంభమైన ఉద్యమం తన పరిధిని విస్తరించుకొని అనేక సామాజిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ పోరాటాల ఫలితంగానే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, మనిషికి ఆరు కిలోల బియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం సాగుతున్న ఉద్యమంలో చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. యువతరం ఉద్యమంలోకి వచ్చి సమాజ హితం కోసం పనిచేయాలని కోరారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 32 ఏళ్లుగా దండోరా ఉద్యమం లక్షలాది మందిని కదిలించే బలమైన సామాజిక ఉద్యమంగా కొనసాగుతోందని అన్నారు. దేశంలో అనేక కుల ఉద్యమాలు పుట్టుకొచ్చినా లక్ష్య సాధన వరకు కొనసాగలేకపోయాయని, అయితే ఎమ్మార్పీఎస్ మాత్రం సజీవంగా నిలిచి తన లక్ష్య సాధన దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రస్తుతం ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తూ, దోపిడీ, వివక్ష, పీడన, అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం ఉద్యమం కొనసాగుతోందని తెలిపారు.అనంతరం సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలకు ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ సరూర్‌నగర్ మండల కమిటీ అధ్యక్షులుగా ఆగుపోగు సునీల్ కుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా సూరిగిరి బీషన్న మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ధర్మారపు సైదులు మాదిగ, ఉపాధ్యక్షులుగా కమ్మలపల్లి శ్రీధర్, గడామూరు సుమన్, కోశాధికారిగా పల్లెర్ల నాగరాజు. ఎమ్ఎస్పి సరూర్‌నగర్ మండల కమిటీ అధ్యక్షులుగా గండికోట భీమారాజు వడ్డెర, అధికార ప్రతినిధిగా దేరంగుల క్రాంతి కుమార్, మాదిగ ప్రధాన కార్యదర్శిగా ఆకుపోగు మౌలాలి, మాదిగ యాచారం లక్ష్మి నర్సయ్య, మాదిగ ఉపాధ్యక్షులుగా గోవి శివ, కోశాధికారిగా మంద నర్సింహా, కార్యదర్శిగా రేపల్లె లోకేష్, ఎమ్మార్పీఎస్ హయత్‌నగర్ మండల కమిటీ అధ్యక్షులుగా కొమ్ము శివ మాదిగ, అధికార ప్రతినిధిగా కొంగరి జానకి రామ్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా ఇరుగు వినయ్ కుమార్ మాదిగ, ఇరుగు లింగరాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా కొమ్ము మల్లేష్ మాదిగ, దుబ్బాక సతీష్ మాదిగ, ఎమ్ఎస్పి హయత్‌నగర్ మండల కమిటీ అధ్యక్షులుగా కొంగరి నవీన్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఇరుగు సుధాకార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఇరుగు సురేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా జొన్నం ఆదమ్ మాదిగ, ఇరుగు సుధాకర్ మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పి ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి యర్ర రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కో-ఇంచార్జి సతీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డి. ప్రకాష్ మాదిగ, ఎమ్ఎస్పి సీనియర్ నాయకులు హేమంత్ గుప్తా, చంపాపేట డివిజన్ నాయకులు ఎమ్ఎస్పి డివిజన్ ఇంచార్జి మల్లెపోగు రాజు మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు మాదిగ నరసింహ మాదిగ మంద నరసింహ (దేవ) మాదిగ రవి మాదిగ చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయా లి

## ఆదిలాబాద్ డిసిసి అద్యక్షు డు డాక్టర్ నరేష్ జాదవ్

## కాంగ్రెస్ ప్రజా పాలనలో వె య్యిరోజుల ప్రగతి

## నాటి బీఆర్ఎస్ వైఫల్యా లపై కాంగ్రెస్ మహా ధర్నా

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 6, (ప్రజా జ్యోతి )
ప్రతిపక్ష నేతగా విఫలమైన బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ తొలి తెలంగాణ ము ఖ్య మంత్రి కల్వ కుంట్ల చం ద్ర శేఖర్ రావు (కెసిఆర్) వెంటనే పదవికి రాజీనామా చేయాలని ఆదిలాబాద్ డి సిసి అధ్యక్షుడు డాక్టర్ నరే ష్ జాదవ్ డిమాండ్ చేశా రు. హైదరాబాద్‌లోని ఇంది రా పార్క్‌లో టీపీసీసీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ పాల్గొన్నారు.ఈ సం దర్భంగా డా నరేష్ జాదవ్





మాట్లాడుతూఅ కాంగ్రెస్ పా ర్టీ ప్రజలకు ఇచ్చిన హామీల కు కట్టుబడి, ప్రజా సంక్షేమ మే లక్ష్యంగా తెలంగాణలో ప్రజాపాలన అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామ ని తెలిపారు.తెలంగాణ ఏ ర్పాటు కోసం సోనియా గాం ధీ చేసిన కృషి చారిత్రాత్మకం నలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పా టు చేయడంలో సోనియా గాంధీ కీలక పాత్ర పోషించా రని డాక్టర్ నరేష్ జాదవ్ అ న్నారు. తెలంగాణ రాష్ట్ర ఏ ర్పాటు సమయంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా పార్లమెంట్‌లో చట్టం చేసి, రాష్ట్ర అభివృద్ధికి సంబం ధించిన అనేక అంశాలను అందులో పొందుపరిచా రని గుర్తు చేశారు.అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆ చట్టంలోని హా మీల అమలుపై తగిన శ్రద్ధ చూపకుండా,నీళ్లు–నిధులు–నియామకాలు, సామాజిక న్యాయం వంటి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పక్కన పెట్టి కుటుంబ పాలనకు ప్రా ధాన్యత ఇచ్చిందని విమ ర్శించారు.రాష్ట్రాన్ని అప్పు ల ఊబిలోకి నెట్టారు తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన సమ యంలో మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం భారీగా అ ప్పుల్లోకి నెట్టిందని డాక్టర్ నరేష్ జాదవ్ ఆరోపించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమ యానికి రాష్ట్రంపై భారీ ఆ ర్థిక భారం మిగిల్చారని అ న్నారు.రైతుల సంక్షేమం గురించి ఇప్పుడు మాట్లా డుతున్న బీఆర్ఎస్ నాయ కులు, తమ పదేళ్ల పాలన లో రైతులకు ఏం చేశారో ప్ర జలకు సమాధానం చెప్పాల ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు ఇవ్వకుండా, రైతు రుణమాఫీ విషయంలో ని ర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వం ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడం వి డ్డూరంగా ఉందని అన్నారు. ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నా యకులు చేస్తున్న విమర్శ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని డాక్టర్ నరేష్ జాదవ్ అన్నారు. గత పాలనపై ప్ర జలు ఇప్పటికే తీర్పు ఇచ్చా రని, అందుకే బీఆర్ఎస్ నా యకత్వం అధికారానికి దూ రమైందని పేర్కొన్నారు. కాం గ్రెస్ అంటే ఇందిరమ్మ రా జ్యం కాంగ్రెస్ అంటే బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, కాంగ్రెస్ అంటే ప్రజల ప్రభు త్వం అని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, టీపీసీసీ అ ధ్యక్షులు మహేశ్ కుమార్ గౌ డ్ మార్గదర్శకత్వంలో తెలం గాణ రాష్ట్రాన్ని మరింత అ భివృద్ధి పథంలోకి తీసుకెళ్లేం దుకు కాంగ్రెస్ పార్టీ కృషి చే స్తుందని డాక్టర్ నరేష్ జాద వ్ తెలిపారు.

# ఆరు గ్యారెంటీ లు,420 హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై వెలుగు పల్లిలో బీఆర్ఎస్ నిరసన బేరి

తుంగతుర్తి, సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లు, 420హామీలలో విఫలమైందని ఆరోపిస్తూ మండల పరిధిలోని వెలుగుపల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెపాక రాములు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ



కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు, మండల కమిటీ సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మల్లెపాక రాములు మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు ఇచ్చిన హామీలు, రైతు భరోసా, పంటల మద్దతు ధర, రుణమాఫీ తదితర అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై ప్రజల్లో చర్చ జరగాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎస్ కే యాకోబు, చిట్యాల మల్లయ్య, పరమేష్, గుడిపాటి వీరయ్య, సోమేష్, యాదగిరి రెడ్డి,వెంకన్న, జలంధర్, వెంకన్న, శ్రీహరి, ఉమా శివ, సతీష్, ఉదయ్, బిక్షం, వెంకట నర్సు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనకు కౌంట్‌డౌన్ మొదలైంది!

## – ఆటో కార్మికుల నుంచి రైతులు, ఉద్యోగుల వరకు అందరూ ఇబ్బందుల్లోనే.. మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి బ్యూరో ): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

ఆటో కార్మికుల కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారిందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల పాఠశాల ఫీజులు, నెలవారీ కిస్తులు చెల్లించలేని పరిస్థితిలో అనేక ఆటో కార్మికుల కుటుంబాలు ఉన్నాయని అన్నారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు దానిని ఏర్పాటు చేయలేదని విమర్శించారు.
ఆటో కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, ఎన్నికల హామీలో భాగంగా నెలకు రూ.12 వేల ఆర్థిక సహాయం ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని, ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ఆటో కార్మికుల కుటుంబాలు కనీస అవసరాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, తులం బంగారం వంటి పథకాలను అమలు చేయడం లేదని, పెంచుతామని చెప్పిన పెన్షన్లను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పీఆర్సీ, ఎరియర్స్, మెడికల్ బిల్లుల విషయంలోనూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు.

ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినప్పటికీ బస్సుల సంఖ్య



పెంచకపోవడంతో రద్దీ కారణంగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు పురుషుల టికెట్ ధరలను పెంచారని విమర్శించారు.
వ్యవసాయ రంగంపైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని, యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతు మరణించినా రైతు బీమా అందని పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, నేత కార్మికులు, గీత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాలు, వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందక తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు.
మహబూబ్‌నగర్‌లో నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి భవనాన్ని పూర్తి చేసి, అవసరమైన వసతులు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. టూరిజం హోటల్ నిర్మాణ పనులను కూడా నిలిపివేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆటో కార్మికులు సహా పలు వర్గాల కుటుంబాలకు ఒక భరోసా ఉండేదని ఆయన పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను కొనసాగించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.
ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపితే వాటిని సరిదిద్దుకోవాల్సింది పోయి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని, భవిష్యత్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన అనంతరం మహబూబ్‌నగర్‌ను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, కార్పొరేటర్లు నవకాంత్, కుర్వ శ్రీశైలం, నరేష్, నరేందర్, గణేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను నాయక్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967